TELTEL/2021/81079

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం | ఎడిటర్ : అనిల్ కుమార్

CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

గురువారం ఏప్రిల్ 25,2024

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

## సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు: మోదీ



2

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు: 7702866885, 9059324231

# మహిళా ఓటర్లే లక్ష్యంగా కాంగ్రెస్ కొత్త స్కీంలు





**అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ :**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు జనాలు మద్దతు ఇవ్వడంతో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే విధంగా జనాలను ఆకట్టుకునే విధంగా సరికొత్త రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు కాంగ్రెస్ సిద్ధం అవుతుంది. తెలంగాణ ఉన్న ఓటర్లలో ఎక్కువగా మహిళలు ఉండడంతో, వారి ఓటు బ్యాంకు పైనే ప్రధానంగా దృష్టి సారించింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు వర్తించే పథకాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు నిర్ణయించుకుంది.ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతటా వారికి ఉచిత ప్రయాణం, 500 కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టేలా ఉపాధి కల్పన, ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించడం వంటివన్నీ ఇంటింటికి చేరేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంది.కాంగ్రెస్ అనుబంధ సంఘాల కార్యకర్తలు ఇప్పటికే గ్రామాల్లో విడివిడిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.మహాలక్ష్మి లోని స్కీముల అమలుతో వారి ఓటు బ్యాంకుకు అనుకూలంగా మారుతుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.రేవంత్ రెడ్డి సైతం ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీలలోని ఈ స్కీములపై ఎక్కువగా ఫోకస్ పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామనే విషయాన్ని హైలెట్ చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది . ఇటీవలే పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన సభలో మహిళలకు తొలి వరుసలోనే చోటు కల్పించడంతో పాటు, అన్ని జిల్లాల నుంచి దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాలలోని సభ్యులు హాజరయ్యే విధంగా చొరవ తీసుకున్నారు.మహిళలకు చేరువ అయ్యేవిధంగా ఆవేదికగానే వడ్డీ లేని రుణాలను అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం లు కుట్టించే పనులకు కూడా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకే అప్పగించేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనలోనూ మహిళలకు బాధ్యతలను అప్పగించేలా అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలను జనాల్లోకి తీసుకెళ్లడంతో పాటు, మరిన్ని అదనపు పథకాలను అమలు చేయబోతున్నామనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో గట్టిగానే కష్టపడుతున్నారు.

## కాంగ్రెస్‌ది తప్పుడు ప్రచారం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఉండవనే తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ పబ్బం గడుపుకోవాలని చూస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేశాకే సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లపై మాట్లాడాలన్నారు. భారతీయ జీవన శైలిపైనే కాంగ్రెస్ దాడి చేస్తోందని విమర్శించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఇప్పుడు ఇటలీ నేషనల్ కాంగ్రెస్‌గా మారిపోయిందని అన్నారు. దేశంలోని సమస్యలన్నింటికీ అదే కారణమన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించారని, వాటిని రద్దు చేసి తీరుతామని అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిగతా 2పేజీలో

## రుణమాఫీ చేయకపోతే అధికారం ఎందుకు?

### పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
పంట రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవుతుందని, కాళేశ్వరంలో భారాస నేతలు దోచుకున్న రూ.లక్ష కోట్ల కన్నా, హైదరాబాద్ చుట్టూ దోచుకున్న భూముల విలువ కన్నా అది ఎక్కువ కాదని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోతే తమకు అధికారం ఎందుకని ప్రశ్నించారు. శుక్రవారం తన నివాసంలో కాంగ్రెస్ మీడియా విభాగం ఛైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సోషల్ మీడియా వారియర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ ప్రసంగించారు. మిగతా 2పేజీలో

## రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా కుట్ర



**అక్షరవిజేత, పెద్దశంకరంపేట**
పెద్దశంకరంపేట జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాకిస్థాన్ టీం లాంటి మోదీతో ఫైనల్ ఆడుతున్నాంతెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమనేది క్రికెట్ సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్ లాంటి కేసీఆర్‌ను ఓడించడం లాంటిది. ఇప్పుడు మేం పాకిస్థాన్ టీం లాంటి మోదీతో ఫైనల్ ఆడుతున్నాం. కాంగ్రెస్‌పై మోదీ, అమిత్‌షా, నడ్డా, భాజపా ఇతర జాతీయ నాయకులు ముప్పేట దాడి చేస్తున్నారు. రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నారు. ఈ అంశాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగంపైనే ఉంది. మిగతా 2పేజీలో

## కేటీఆర్‌పై వ్యాఖ్యలు... మంత్రి కొండా సురేఖకు ఎన్నికల సంఘం హెచ్చరిక



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిక జారీ చేసింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఈ నెల 1వ తేదీన చేసిన వ్యాఖ్యల విషయంలో ఈసీ ఆమెను హెచ్చరించింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించింది. ఆరోపణలు చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని, స్టార్ క్యాంపెయినర్ గా, మంత్రిగా మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది. కేటీఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. , మంత్రిగా మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది. కేటీఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఈ నెల 1న వరంగల్ మీడియా సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్‌తో ఎంతోమంది హీరోయిన్లను బ్లాక్ మెయిల్ చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఎంతోమంది అధికారులను బలి చేశారని, వారు ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళ్లేలా చేశారన్నారు. ఇప్పటికే మీ సోదరి కవిత శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై కొండా సురేఖ వ్యాఖ్యల మీద కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్ తదితరులు ఈసీకి ఫిర్యాదు చేశారు.

## నామినేషన్ల పరిశీలన పూర్తి

### 626 మందివి ఆమోదం -267 మంది నామినేషన్ల తిరస్కరణ

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
లోక్‌సభ నియోజకవర్గాలకు దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం పూర్తయింది. మొత్తం 17 స్థానాలకు 893 మంది నామినేషన్లు వేయగా 267 మంది అభ్యర్థుల పత్రాలను తిరస్కరించిన అధికారులు 626 మందివి నిబంధనల మేరకు ఉన్నట్లు ప్రకటించారు. నామినేషన్ల దాఖలు గడువు గురువారంతో ముగిసిన విషయం తెలిసిందే. అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో అధికారులు చేపట్టిన పరిశీలన కొన్ని నియోజకవర్గాల్లో పొద్దుపోయేంత వరకు సాగింది. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రస్తుత ఎంపీ రాములు మిగతా 2పేజీలో

## రాజీనామా చేసేందుకు హరీశ్ రావు సిద్ధంగా ఉండాలి: పొన్నం ప్రభాకర్



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. 2023లో రుణమాఫీ చేస్తామని హరీశ్ రావు అన్నారని.. రుణమాఫీ చేశారా? అని ప్రశ్నించారు. ఆగస్ట్ 15లోపు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రాజీనామా చేసేందుకు హరీశ్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు. మిగతా 2పేజీలో

# సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు: మోదీ

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :

ఈవీఎంలలో పోలైన మొత్తం ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో క్రాస్ చెక్ చేయడానికి నిరాకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. సుప్రీం తీర్పుతో దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ కు ఇది చెంప దెబ్బ అన్నారు. ప్రజాస్వామ్యానికి ఈరోజు గొప్ప రోజని చెప్పారు.ఈవీఎంలపై విపక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతి రోజూ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్యాలెట్ బాక్సులను దోచుకోవాలని కలలు కంటున్న వారి కుట్రలకు సుప్రీంకోర్టు తీర్పుతో పెద్ద దెబ్బ తగిలిందని అన్నారు. బీహార్ లోని అరారియాలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ హిందువుల పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తోందని మోదీ మండిపడ్డారు. మన దేశంలోని వనరులపై తొలి హక్కు పేదలదేనని చెప్పారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను హరించడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని విమర్శించారు.

# 267 మంది నామినేషన్ల తిరస్కరణ

## నామినేషన్ల పరిశీలన పూర్తి.. 626 మందివి ఆమోదం

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాలకు దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం పూర్తయింది. మొత్తం 17 స్థానాలకు 893 మంది నామినేషన్లు వేయగా 267 మంది అభ్యర్థుల పత్రాలను తిరస్కరించిన అధికారులు 626 మందివి నిబంధనల మేరకు ఉన్నట్లు ప్రకటించారు. నామినేషన్ల దాఖలు గడువు గురువారంతో ముగిసిన విషయం తెలిసిందే. అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో అధికారులు చేపట్టిన పరిశీలన కొన్ని నియోజకవర్గాల్లో పొద్దుపోయేంత వరకు సాగింది. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రస్తుత ఎంపీ రాములు నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఈ ఎన్నికల్లో ఆయన కుమారుడికి భాజపా టికెట్ ఇవ్వడంతో రాములు డమ్మీ అభ్యర్థిగా వేశారు. బీఫాం లేకపోవడంతో తిరస్కరించారు. అదే నియోజకవర్గంలో మాజీ ఎంపీ మందా జగన్నాథం నామినేషన్ సైతం తిరస్కరణకు గురైంది. ఆయన బీఎస్పీ నుంచి వేసినా బీఫాం సమర్పించకపోవడంతో తిరస్కరించారు. అక్కడ మరో అభ్యర్థి బీఎస్పీ బీఫాంను సమర్పించారు. వరంగల్ స్థానానికి మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్ స్వతంత్ర అభ్యర్థిగా దాఖలు చేసిన పత్రాలను తిరస్కరించారు. 10 మంది ప్రతిపాదకుల పేర్లు ప్రస్తావించినప్పటికీ అందులో ఎవరూ సంతకాలు చేయకపోవడం.. అఫిడవిట్‌లో నిర్దిష్ట ఖాళీలు ఉన్నాయని ఆర్వో ప్రావీణ్య తెలిపారు.

ఆదిలాబాద్ భాజపా అభ్యర్థి అఫిడవిట్‌పై అభ్యంతరాలు

ఆదిలాబాద్ నుంచి భాజపా అభ్యర్థిగా బరిలో నిలిచిన గోడం నగేష్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆయన నామినేషన్ పత్రాల్లోని కొన్ని అంశాలను ఖాళీగా వదిలేశారని, ఆ కారణంగా తిరస్కరించాలని కాంగ్రెస్, బహుజన్ సమాజ్‌పార్టీ, భారాస నేతలు డిమాండ్ చేయటంతోపాటు ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అధికారులు ఫిర్యాదు స్వీకరించేందుకు అనుమతించలేదు. ఆదిలాబాద్ నుంచి భాజపా అభ్యర్థిగా బరిలో నిలిచిన గోడం నగేష్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆయన నామినేషన్ పత్రాల్లోని కొన్ని అంశాలను ఖాళీగా వదిలేశారని, ఆ కారణంగా తిరస్కరించాలని కాంగ్రెస్, బహుజన్ సమాజ్‌పార్టీ, భారాస నేతలు డిమాండ్ చేయటంతోపాటు ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అధికారులు ఫిర్యాదు స్వీకరించేందుకు అనుమతించలేదు. నగేష్ నామినేషన్‌ను ఆమోదించినట్లు ఆర్వో ప్రకటించారు. నేతలు డిమాండ్ చేయటంతోపాటు ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అధికారులు ఫిర్యాదు స్వీకరించేందుకు అనుమతించలేదు. నగేష్ నామినేషన్‌ను ఆమోదించినట్లు ఆర్వో ప్రకటించారు.ఆర్వో వ్యవహారశైలిపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, నగేష్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని బీఎస్పీ ఎంపీ అభ్యర్థి జంగుబాపుతోపాటు కాంగ్రెస్, భారాస నేతలు డిమాండ్ చేశారు. పరిశీలన పూర్తి కావటంతో ఉపసంహరణకు సోమవారం వరకు గడువు ఉంది.

అత్యల్పంగా మెదక్‌లో..

తిరస్కరణకు గురైన వాటిలో అత్యధికంగా మల్కాజిగిరిలో 77 ఉన్నాయి. ఆ తర్వాత నల్గొండ 25, కరీంనగర్ 20, హైదరాబాద్ 19, చేవెళ్ల 17, పెద్దపల్లి, జహీరాబాద్‌లలో 14 చొప్పున, నాగర్‌కర్నూల్ 13, సికింద్రాబాద్ 11, నిజామాబాద్, భువనగిరి, వరంగల్, ఆదిలాబాద్‌లలో పది చొప్పున, మహబూబ్‌నగర్‌లో ఏడు, మహబూబాబాద్‌లో అయిదు, ఖమ్మంలో నలుగురు, మెదక్‌లో ఒకరి నామినేషన్ తిరస్కరించారు.

6,366 కేసులు నమోదు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించిన ఫిర్యాదులపై 6,366 కేసులు నమోదు చేసినట్లు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా మద్యానికి సంబంధించినవి 5,967 ఉన్నాయని.. మాదక ద్రవ్యాలు, ఐపీసీ కింద, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద మిగిలిన కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

# రుణమాఫీ చేయకపోతే అధికారం ఎందుకు?

## పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :

రాజీనామా లేఖ స్పీకర్ ఫార్మాట్‌లో ఉండాలి. సీస పద్యంలా రాస్తే చెల్లుతుందా? హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరిస్తున్నాం. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతాం. మోదీ, కేసీఆర్‌లకు మూడోసారి పదవులు కావాలట. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల్లోని ఐదు హామీలు అమలు చేసిన కాంగ్రెస్ దిగిపోవాలని అంటున్నారు. రాష్ట్రంలో కష్టపడి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయి. రేవంత్‌రెడ్డి దిగిపోతే చాలు.. ఎవరున్నా ఓకే అని భారాస నేతలు భావిస్తున్నారు. నన్ను చూస్తేనే ఒంటిపై జెర్రులు పాకినట్లుగా కేసీఆర్, కేటీఆర్ భావిస్తున్నారు. అందుకే ఎవరితోనైనా కలుస్తామంటున్నారు. ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిస్తే ఏడాదిలో రాష్ట్రంలో భారాస ప్రభుత్వం వస్తుందని కేటీఆర్ అంటున్నారు. ఎలా వస్తుంది? తండ్రి పేరు చెప్పుకొని నేనేమైనా అమెరికా నుంచి వచ్చి కూర్చున్నానా? ఎన్నికల్లో భాజపా, భారాస కుట్రలను తిప్పికొట్టాలి. ఈ ఎన్నికల్లో భాజపా గెలిస్తే రిజర్వేషన్లు రద్దవుతాయి. అవి కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలి. ఈ విషయాన్ని ప్రజలకు పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు వివరించాలి.

ఈ ఎన్నికలు కీలకం..

దేశాన్ని భాజపా నుంచి రక్షించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఈ ఎన్నికలు కీలకం. 14 సీట్లు నెగ్గడమో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమో, రాహుల్ ప్రధాని కావడమో ముఖ్యం కాదు. రాహుల్ కుటుంబానికి సొంతిల్లు కూడా లేదు. రాజ్యాంగంలో సమూల మార్పులు తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే కుట్ర జరుగుతోంది. ఇప్పటికే రూ.60 లక్షల కోట్ల విలువ చేసే సంస్థలను రూ.6 లక్షల కోట్లకే అమ్మేశారు. దేశం రూ.168 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు, మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఈ డబ్బు ఎక్కడికి పోయిందంటే మోదీ చెప్పరు. అడిగితే రామాలయం కట్టామంటారు. కేసీఆర్ కూడా అప్పుల సొమ్ము ఎక్కడికి పోయిందంటే జైతెలంగాణ అనేవారు.

లాలూప్రసాద్ చెప్పిన గాడిద కథ..

లాలూప్రసాద్ గతంలో ఒక కథ చెప్పారు. ఒక రజకునికి ఒక గాడిద ఉండేదట. దానిపై ఉన్న దుప్పటిపై రాముడి బొమ్మ ఉండేది. అది పొలం మేయడానికి పోతే రాముడి బొమ్మ ఉందని ఎవరూ ఏమీ అనేవారు కాదు. ఒకసారి దుప్పటి గాలికెగిరిపోయింది. అప్పుడు అదే గాడిద పొలంలో మేస్తోంటే.. ఓ రైతు కర్రతో కొడితే దాని నడుం విరిగింది. అలాగే భాజపా నేతలు రాముడి ముసుగు వేసుకుని తిరిగినంతకాలం ప్రజలు మద్దతిచ్చారు. ఇప్పుడు ఆ ముసుగు తొలగిపోయింది. ఇప్పుడిక భాజపా నడుం విరగడం ఒక్కటే మిగిలిఉంది. శ్రీరామనవమిని ఓ పెద్ద సమస్యగా చిత్రీకరించడానికి భాజపా ప్రయత్నం చేస్తోంది. బతుకమ్మ, బోనాలు ఎత్తుకోవడం కవిత నేర్పినట్లు.. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి చేసుకోవడం బండి సంజయ్ లేదా అర్వింద్ నేర్పినట్లు ఈరోజు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి విషయాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి.

ట్వంటీ-20 మ్యాచ్‌ల్లాగా పనిచేయాలి

క్రికెట్‌లో గతంలో టెస్ట్ మ్యాచ్‌లకు ఎక్కువ ఆదరణ ఉండేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంతో వన్‌డే మ్యాచ్‌లను తెచ్చారు. ఇప్పుడు ట్వంటీ-20లు ఆడిస్తున్నారు. ట్వంటీ-20ల్లో ధాటిగా ఆడకపోతే మ్యాచ్ చేజారిపోయే ప్రమాదం ఉంటుంది. అదేవిధంగా సోషల్ మీడియా ఏదైనా అంశాన్ని ఒక్క సెకన్ కూడా ఆలస్యం కాకుండా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం గట్టిగా పనిచేసినందునే అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితం వచ్చింది. చాలా గ్రామాల్లో తిరిగి ఉపన్యాసాలు ఇచ్చినందుకే ప్రభుత్వం వచ్చిందని చాలామంది నాయకులు అనుకుంటారు. ఎన్ని గంటలు ఉపన్యాసాలిచ్చినా కోట్ల మందికి చేరవేసింది సోషల్ మీడియానే" అని సీఎం పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ది తప్పుడు ప్రచారం - భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :

"మాది దేశం కోసమే పుట్టిన పార్టీ. భాజపా అడ్డుకోకపోతే కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీని ఎప్పుడో దేశానికి ప్రధాన మంత్రిని చేసేది. దేశంలో ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం కావడానికి, అవినీతి, పేదరికం పెరగడానికి, మాఫియా రాజ్యాలు రావడానికి, కుటుంబ పాలనలో దేశంమగ్గిపోవడానికి కాంగ్రెస్‌దే బాధ్యత. ఆ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే కుట్రపూరితమైన ఆలోచనతో అది భాజపాపై బురద చల్లడంపనిగా పెట్టుకుంది. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్‌కు ఎలాంటి అవకాశం లేదు. ప్రజలు మోదీ పాలనను కోరుకుంటున్నారు. కాంగ్రెస్ అంబేద్కర్‌ను విస్మరించింది.. పీవీని అవమానపరిచింది. రాష్ట్రంలో ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల మాటేమిటి? మహిళలకు ఉచిత బస్సు పథకం తప్ప ఏవీ అమలవలేదు. గత ఏడాది డిసెంబరు 9న రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ భాజపాపై ఛార్జ్‌షీట్ విడుదల చేయడం కాదు... ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఛార్జ్‌షీట్ విడుదల చేయాలి. అది ఇచ్చిన హామీలే దానికి భస్మాసుర హస్తంగా మారతాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత సీఎం కుర్చీ ఉంటుందో ఉండదో అని రేవంత్‌రెడ్డి ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో జరిగిన అన్ని వైఫల్యాలకు మాజీ సీఎం కేసీఆర్ కారణం. రాష్ట్రంలో రూ.వేలకోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రధాని వస్తే కనీసం ఆ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనలేదు" అని విమర్శించారు. నిజామాబాద్ మాజీ ఎంపీ రామ్‌గోపాల్‌రెడ్డి కుమారుడు ఎం.వెంకట శ్రీనివాస్‌రెడ్డి ఇతర నేతలకు కిషన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. విలేకరుల సమావేశంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్‌రెడ్డి, బంగారు శ్రుతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా కుట్ర - సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :

సార్వత్రిక ఎన్నికల్లో 400 ఎంపీ స్థానాలు సాధించి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు భాజపా కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో శుక్రవారం సాయంత్రం జరిగిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో ఆయన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. రైతుల పోరాటానికి మోదీ ప్రభుత్వం దిగివచ్చి వాటిని రద్దు చేసింది. కర్షకులకు ప్రధాని మోదీ క్షమాపణలు కూడా చెప్పారు. మోదీ, అమిత్‌షాలకు అదానీ, అంబానీ తోడయ్యారు. రిజర్వేషన్లు ఉంటే తమ పాచికలు పారవని ఈ నలుగురూ నిర్ణయించుకున్నారు. రాజ్యాంగాన్ని మార్చి.. వాటిని రద్దు చేయాలని చూస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు దాసోహం అంటున్న మోదీ.. దేశాన్ని అప్పులపాలు చేశారు.కార్పొరేట్ సంస్థలకు దాసోహం అంటున్న మోదీ.. దేశాన్ని అప్పులపాలు చేశారు.భారాస హయాంలో కేసీఆర్ కుటుంబికులకే ఉద్యోగాలుభారాస ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు. కేసీఆర్ కుటుంబికులకు మాత్రం రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి. కేసీఆర్ కుమారుడికి, అల్లుడికి మంత్రి పదవులు, కుమార్తెకు ఎంపీ పదవి ఇచ్చారు. కుమార్తె ఎంపీగా పోటీచేసి ఓడిపోతే.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. కేసీఆర్ బంధువులు వినోద్‌కుమార్, విద్యాసాగర్‌రావు, దయాకర్‌రావుకు పదవులు దక్కాయి. నిరుద్యోగుల గోస మాజీ సీఎం కేసీఆర్ తగిలింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించిన రోజు నాకు కంటినిండా నిద్ర పట్టింది.

ఇందిరమ్మ రాజ్యంలో.. ప్రజాపాలన

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది. ఆ రాజ్యంలోనే ప్రస్తుతం ప్రజాపాలన సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల్లోని హామీల్లో అయిదింటిని అమలు చేశాం. మిగిలిన వాటి అమలుకు కట్టుబడి ఉన్నాం. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే రూ.22,500 కోట్ల వ్యయంతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. భారాస ప్రభుత్వంలో నిరుపేదలకు రెండు పడకగదుల ఇళ్లు నిర్మిస్తామంటూ కేసీఆర్ మాయమాటలు చెప్పారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చింది. వాటిని ఇవేం ఇళ్లంటూ ఎద్దేవా చేసిన కేసీఆర్.. నిరుపేదలకు రెండు పడకగదుల ఇళ్లు నిర్మిస్తామనే హామీని తుంగలో తొక్కారు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ మంత్రులు మండవ వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌధరి, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా చేసేందుకు హరీశ్ రావు సిద్ధంగా ఉండాలి: పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను మొత్తం 17 స్థానాల్లో గెలిపించాలని అన్నారు. కరీంనగర్ నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న బండి సంజయ్, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ఎప్పుడైనా గ్రామాల్లోకి వచ్చారా? అని ప్రశ్నించారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ తరపున పొన్నం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం ఏప్రిల్ 27,2024
హైదరాబాద్

## పాగుంట వెంకన్న స్వామి ని దర్శించుకున్న... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య...



అక్షర విజేత కేటి దొడ్డి:
గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు... వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహానంది రెడ్డి, ఆనంద్ గౌడ్,పద్మరెడ్డి, తిమ్మరెడ్డి,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, గుంతాబాయి శ్రీను,రామకృష్ణ,గట్టు రంగప్ప,లక్ష్మప్ప తదితరులు ఉన్నారు

## ఇళ్ళు దగ్ధం భారీగా ఆస్తి నష్టం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామంలో గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. శుక్రవారం ఉదయం బారెగూడ గ్రామానికి చెందిన మందాడి రాజేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదవ శాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతోఇంటిలో ని సామాగ్రి, వస్తువులు పూర్తిగా కాలి బుడిద అయ్యాయి. దాదాపుగా 6 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఫైర్ అధికారి మురళి మోహన్ రెడ్డి తన సిబ్బంది తో కలిసి మంటలను ఆర్పడం జరిగింది.

## వివాహా వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ చైర్మన్గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య



అక్షర విజేత మల్దకల్:
గద్వాల:ఎల్కూర్ గ్రామంలో జరిగిన మురళీ %షవసం% రాధిక వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు జడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్చార్జి సరిత తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,తిమ్మప్ప, నర్సింహులు,కార్యకర్తలు, యూత్ పాల్గొనడం జరిగింది.సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గెలిపించాలని కార్మికుల దగ్గర ప్రచారం

## వడ్యాట్ లో బిజెపి నాయకుల ప్రచారం



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో గ్రామ బిజెపి నాయకులు పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల లోకసభ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి ప్రచారం చేయడమే కాకుండా, ప్రధాని మోడీ అన్ని వర్గాల ప్రజలకు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల కరపత్రాలను, పంపించేస్తూ స్టిక్కర్లను సైతం అతికిస్తున్నారు. రెండవసారి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ కు ప్రతి ఒకరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుని, ప్రధాని మోడీ చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ఇంటింటికి బిజెపి లోక్ సభ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ అందజేస్తారని గ్రామ బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు.

# రాజన్న ఆలయంలో అవినీతి ఆరోపణలు

## ఆలయంలోని 13 మంది సిబ్బందిపై చర్యలు







అక్షర విజేత వేములవాడ
తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఏ చిన్న ఇష్యూ జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా అది పెను సంచలనమే. అలాంటిది గురువారం ఆలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మొత్తం 13మందిపై ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ఏ.ఈ.వోలు, నలుగురు పర్యవేక్షకులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, మరో ఇద్దరు పొరుగు సేవల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నారు. మొత్తం 14 మందిపై చర్యలు తీసుకున్నారంటూ వినబడిన మరొకరి ప్రస్తావన రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అంతేకాకుండా ప్రసాదాల తయారీ పర్యవేక్షకుడికి దేవాలయ ఖాతాలో డబ్బులు జమ చెయ్యాలని ఆదేశించడంతో అవినీతి అధికారుల సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాజన్న ఆలయ అధికారులు, సిబ్బందిపై చర్యలు ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంశంగా మారాయి.

### ఆందోళనలో మరికొందరు

గుడిని మింగే వాళ్ళు ఉంటే, గుడితో పాటు లింగాన్ని మింగే మహానుభావులు ఆలయ ఉద్యోగులుగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణల నేపథ్యంలో 13మంది ఆలయ ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం పట్ల మిగతా ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే ఎంతోమందిపై నిఘా కొనసాగడం, చాలా మంది ఉద్యోగులు, సిబ్బందిపై నిత్యం అవినీతి ఆరోపణలు వ్యక్తమవుతుండటంతో ఇందులో తమ పేర్లు ఉంటాయేమోనని, ఎప్పుడూ ఏమి జరుగుతుందోనని కొంతమంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. గుమ్మడికాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకునే పరిస్తితి ఇప్పుడు ఆలయ అధికారులు, సిబ్బందిలో నెలకొంది.

### ప్రభుత్వం మారడమే ప్రధాన కారణమా....?

వాస్తవానికి ఈ 13మంది ఉద్యోగులకు సంబంధించి 2021లోనే విజిలెన్స్ విచారణ పూర్తయింది. కానీ నివేదిక ఫైల్ అప్పటి దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ వద్ద పెండింగ్ లో ఉండటం, సదరు ఉద్యోగులకు అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అండదండలు పుష్కలంగా ఉండటంతో ఫైల్ ముందుకు కదలలేదనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే వీరిపై చర్యలు తీసుకోవడం వీలు పడలేదనే వాదనలు లేకపోలేదు. కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిందో స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో సీఎం రేవంత్ రాజన్న దేవాలయ అభివృద్ధిపై దృష్టి సారించారో ఇక అప్పటి నుండి ఆలయానికి మంచి రోజులు వచ్చాయనే అందరూ భావించారు.అదే సమయంలో గత ప్రభుత్వంలో ఏళ్ల తరబడి కమిషనర్ గా ఉన్న అనిల్ కుమార్ ను ఇతర శాఖకు బదిలీ చేసి హనుమంతరావును నూతన కమిషనర్ గా నియమించారు. దీంతో ఆప్పటి పెండింగ్ ఫైల్ లు అన్ని ఇప్పుడు ముందుకు వస్తున్నాయని ఈ క్రమంలోనే రాజన్న ఆలయ ఫైల్ ముందుకు రాగా దీనిపై చర్చించి, ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. దీనికి తోడు కమిషనర్ హనుమంతరావు వేములవాడ పర్యటనకు వచ్చిన రెండు రోజుల్లోనే ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం పై వాదనలకు బలాన్ని చేకూరుస్తున్నాయి.

### 14వ వ్యక్తి ఎవరూ...?

మరోవైపు 13మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్న మరుక్షణమే ఇక్కడ మరో కొత్త చర్చ మొదలైంది. ఆనాడు విజిలెన్స్ అధికారులు సమర్పించిన నివేదికలో మొత్తం 14మంది పేర్లు ఉండగా, ఇప్పుడు చర్యలు తీసుకున్న వారిలో 13మంది పేర్లు మాత్రమే ఉన్నాయని, చర్యలు తీసుకోని మిగతా ఆ ఒక్కరు ఎవరు అంటూ చర్చ మొదలైంది. అయితే మిగిలిన ఆ ఒక్క వ్యక్తి ఆలయ ఈ.ఓ కృష్ణ ప్రసాద్ అంటూ ఆలయ ఉద్యోగుల్లో బహిరంగంగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

స్పందించని ఈవోఅయితే ఇదే విషయంపై ఆలయ ఈ.వో కృష్ణ ప్రసాద్ ను వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా ఆయన ససేమిరా స్పందించేందుకు సుముఖత చూపలేదు. తర్వాత పూర్తి వివరాలు చెపుతాను అంటూ దాటవేసే ప్రయత్నం చేశారు. దాంతో బయట వినిపిస్తున్న ఆ 14వ అధికారి ఈ.వోనే అనే వాదనలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ఏదిఏమైనాప్పటికీ ఆలయ అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం మంచి పరిణామమే అయినప్పటికీ భుజాలు తడుపుకుంటున్న గుమ్మడికాయ దొంగలపై కూడా చర్యలు తీసుకోవాలని రాజన్న భక్తులు, జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# ముమ్మరంగా బిజెపి ఇంటింటి ప్రచారం

## కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## ధరూర్ మండల ఇంచార్జ్ వివేకానంద రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ధారూర్ మండలం ఇంచార్జ్ వివేకానంద రెడ్డి అన్నారు.శుక్రవారం భారతీయ జనతా పార్టీ ధారూర్ మండల శాఖ అధ్యక్షులు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ధరూర్ మండలంలోని ఎబ్బనూర్, బాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా దారులు మండల ఇంచార్జ్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి నేరుగా చేరుతున్నాయని, 2019 నుంచి 2028 వరకు ఉచిత రేషన్ , ఇంటింటికి మరుగుదొడ్లు, ఉజ్వల యోజన కింద పేదలకు ఉచిత గ్యాస్, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని అన్నారు. దేశ ప్రజలు మరొక్కసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయడానికి ఉత్సాహంగా ఉన్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, ధారూర్ మండల ఇన్చార్జి వివేకానంద రెడ్డి, సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, బిజెపి నాయకులు వడ్లనందు, రాజు నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, సీనియర్ నాయకులు సుచరిత రెడ్డి, విశ్వనాథం, మాజీ సర్పంచ్లు నందు, పరమేష్, శ్రీకాంత్ గౌడ్, అనిల్ గౌడ్, గిరిబాబు గౌడ్, శివ, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలీసెట్ ప్రవేశ పరీక్ష కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ

## జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ ఎం పరమేష్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పాలిటెక్నిక్, కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా పాలిసెట్ కోర్డినేటర్ ,విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా పాలిసెట్ కోర్డినేటర్ ప్రిన్సిపాల్ ఎం. పరమేశ్వర్ తెలిపారు. వచ్చే నెల 24న ప్రవేశ పరీక్ష ఉన్న నేపథ్య%శీ%లో వికారాబాద్ పాలిటెక్నిక్, కళాశాలలో మే నెల 1 నుండి 21వ తేదీ వరకు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలి

## ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఎన్నికలు గట్టి నిఘా, బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గం మేరీ ఏ నాట్ పాఠశాలలో భద్రపరిచిన ఈవీఎం, వివి ప్యాట్ ల స్ట్రాంగ్ రూమును జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతకు విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పలకరించి , వారికి ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టరేట్ కు విచ్చేసిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్, వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లు పుష్ప గుచ్చాలతో స్వాగతించారు. స్ట్రాంగ్ రూమ్ సందర్శనలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఇజిఎస్ పనులు అనుకున్న లక్ష్యం మేరకు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లా లో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు అనుకున్న లక్ష్యం మేరకు అన్ని గ్రామ పంచాయతి పరిదిలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారము టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ జాతీయ ఉపాది హామీ క్రింద చేపట్టే పనులకు లేబర్ మొబిలైసేషణ్ జరిగితేనే గ్రామా అభివృది పనులు జరుగుతాయని,మే చివరి వరకు ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఏ గ్రామా పంచాయతి లో ఎంత మంది లేబర్ ను సమీకరిస్తునారు, ఎంత వర్క్ జరుగుతుంది,అనుకున్న టార్గెట్ ఎంత రిపోర్ట్ పంపించాలన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ సమీకరణ పై మండలం వారిగా ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు వివరాలు అడిగి ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అన్ని గ్రామ పంచాయతిలలో గ్రామ ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని, ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులు తాగు నీటి సరపరా కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలోప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పక్షులకు ప్రతి గ్రామం లో కార్యాలయాలలో ప్లాస్టిక్ పెద్ద బౌల్స్ ఏర్పాటు చేసి నీటిని నింపి పెట్టాలని, అదేవిదంగా పశువులకు నీటి తొట్లు శుభ్రం చేసి నీటిని ఏర్పాటు చేయాలన్నారు.

ఈ టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఏ శ్రీనివాస్ , డి పి ఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

## -నవాబుపేట్ మండలం మూలమాడ గ్రామానికి చెందిన పులుసుమామిడి వినోద్ కుమార్ (28) మృతి

## -స్వంతంగా ఇల్లు, భూమి లేని దళిత కుటుంబం

## -మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అప్పుల బాధ భరించలేక పులుసుమామిడి వినోద్ కుమార్ (28) (దళిత మాల) ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబుపేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో చోటచేసుకుంది. సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు, మృతుడి భార్య జ్యోతి ( 25) తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగి, కుటుంబానికి అండగా నిలవాలని ఆశతో పులుసుమామిడి వినోద్ కుమార్ హొటల్ వ్యాపారం చేసేవాడు. 10 లక్షల వరకు అప్పులు తెచ్చి హొటల్ వ్యాపారం చేసేవాడని మృతుడి భార్య జ్యోతి తెలిపారు. అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి చేయడంతో అప్పు తీర్చే మార్గము లేక సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడని మృతుడి భార్య జ్యోతి చెప్పారు. నవాబుపేట్ మండల పరిధిలో గల మూలమాడ గ్రామంలోని పులుసుమామిడి పెంటయ్య కుమారుడు పులుసుమామిడి వినోద్ కుమార్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడని మృతుడి భార్య జ్యోతి వివరించారు. తన దగ్గర ఉన్న కారును అప్పులు ఇచ్చిన వారు తీసుకెళ్ళడంతో మనస్థాపం చెంది సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకున్నాడని మృతుడి భార్య వివరించింది. స్వంతంగా ఇల్లు, భూమి లేకపోవడంతో రెక్కల కష్టముతో, రోజువారి సంపాదనతో కుటుంబాన్ని పోషించేవాడని మృతుడు వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య జ్యోతి (25), ఇద్దరు కుమారులు ప్రియాన్స్ (3), ఆర్యాన్స్ ఒకటిన్నర సంవత్సరాలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతి చెందడంతో మృతుడి కుటుంబం రోడ్డు పాలయ్యింది. దళిత మాల కుటుంబానికి చెందిన మృతుడు పులుసుమామిడి వినోద్ కుమార్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మృతుని భార్య జ్యోతి వేడుకుంటుంది. సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి దళిత మాల కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

# సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గెలిపించాలని కార్మికుల దగ్గర ప్రచారం

## సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని

## సిపిఎం మండల కార్యదర్శి ఉపాధి కూలీలను కోరారు



అక్షర విజేత, కొమురవెల్లి:

కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి కూలీల దగ్గరికి పోయి ఉపాధి కూలీలను కలిసిన అనంతరం ఉపాధి కూలీలతో సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ ఎన్నికల అప్పుడు డబ్బు మద్యం పంచుతూ ఎన్నో రకాల హామీలు ఇస్తూ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తూ కేంద్రంలో ఉండే బిజెపి ఇప్పటికే కార్మిక చట్టాలను రద్దు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతున్నట్టు రిజర్వేషన్లను రద్దు చేస్తా అని నానారకాల తప్పుడు మాటలు చెప్పుతూ కొత్త కొత్త హామీలతో మనల్ని మోసం చేసే హామీలను ముందుకు చేస్తూ ఓట్లు వేయించుకోవాలని తప్పుడు ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఎల్లప్పుడూ ప్రజా సమస్యలే ఎజెండాగా పనిచేసే యండి జాంగిర్ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తాడూరి రవీందర్ తేలు ఇస్తారి సున్నం యాదగిరి పాశం చంద్రయ్య పోచవ్వ హనుమంతు కళా కనకవ్వ మనవ్వ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధి లోని ఇనగాలి గ్రామం లోని మంచి కంటి నరసింహారావు కుమారుడు నాగబోయిన పటేల్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి ఆశీర్వదించినారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో గౌరీ రెడ్డి జంగారెడ్డి కుమారుడు వివాహ వేడుకలు పాల్గొని తదుపరి రామన్నపాలెంలో పంచల వేడుకలకు హాజరై చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, మండల కిషన్ సెల్ అధ్యక్షులు తలపు రెడ్డి నాగిరెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ గుడేటి బాబురావు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ లోని సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యాణానికి

## గోటి తలంబ్రాలు సిద్ధంబీ రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :-

గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం కోసం వేలాది భక్తులచే ఒడ్లను ఒలిపించి గోటి తలంబ్రాలుగా సిద్ధం చేపిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం. శుక్రవారం నాడు శేషసాయి మోక్షమందిరంలో గోటి తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి 150కిలోల గోటి తలంబ్రాలను అందించిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి సంస్థకు దక్కిందన్నారు. అదే సంకల్పంతో గజ్వేల్ లో జరిగే సీతారాములకు కూడా గోటి తలంబ్రాలు అందిచాలని భక్తుల కోరిక మేరకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, యెల్లు రాంరెడ్డి, శేషసాయి భక్తబృదం వారు పాల్గొన్నారు.

# పాములపర్తి ఆడబిడ్డకు మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం ఆర్థిక సాయం



అక్షర విజేత గజ్వేల్ (మార్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రంలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనవంతు చేతనైనా సాయం చేయడంలో సంతృప్తి కలుగుతుందనీ ఆపద సంపదలలో తోడుగా ఉండడం మా భాధ్యతయని అన్నారు.వారితో పాటుగా మేర వెంకటేష్,దొడ్డ చారి, మల్లేశం, రాజు, శేఖర్,తదితరులు ఉన్నారు

# చిరుతల రామాయణం నాటక ప్రదర్శన...



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాజారం గ్రామపంచాయతీలో అంగరంగ వైభవంగా చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొనసాగుతుంది. తేదీ 25-04-2024 నుండి 27-04-2024 మూడు రోజులపాటు రామాయణ నాటక ప్రదర్శన కొనసాగుతుందని అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు తొలి రోజు శ్రీరామచంద్రుడి కళ్యాణం, వనవాసం వెళ్ళుట, భరతుడి పట్టాభిషేకం తదితర గట్టాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. రెండవ రోజు వనవాసంలో శ్రీరాముని కష్టాలు, సీతమ్మ తల్లిని రావణాసురుడు లంకలోకి తీసుకెళ్ళుట, రావణుడి కుమారులతో రామలక్ష్మణుల యుద్ధం తదితర ఘట్టాల ప్రదర్శన ఉంటుందని కమిటీ సభ్యులు తెలియజేశారు మండలంలో ఉన్నటువంటి ప్రజలు ,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి రామాయణం నాటక ప్రదర్శన ఎంతో ఆసక్తిగా తిలకించారు. అన్నా తమ్ముళ్ల మధ్య ఉన్న ఐక్యతను రామాయణంలో ప్రదర్శన చేసి ప్రజలకు భక్తులకు కళ్ళకు కట్టినట్టుగా రాజారం రామాయణ కళాబృందం తెరపైన అద్భుతంగా చూపెట్టి చుట్టుపక్కల ప్రజలు అభినందనలు తెలియజేశారు. శ్రీరాముడి పాత్రగా ఆవుల గౌరయ్య, లక్ష్మణుడిగా ఎస్కే రషీద్, భరతుడిగా ఓరగంటి శ్రీధర్ ,శత్రాగ్నుడిగా రత్నం రవీందర్, దశరథ మహారాజుగా ఆవుల శంకర్ ,జనకునిగా జాడి సాంబయ్య, సీతగా ఎమ్మాజీ సత్తయ్య, కైకేయి గా రాము, రావణాసురుడిగా ఆవుల లచ్చయ్య ,తాటకిగా ఓరగంటి బసవయ్య ,రాక్షసులుగా పెరుగు తిరపతి, గజ్జల్లి శ్రీనివాస్ తదితరులు మొదటి రోజు తెరపైన వాళ్ళ నాటకాన్ని అద్భుతంగా కన్నుల పండుగగా చూపెట్టారని ప్రజలు వాళ్ళని అభినందించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
STAY CONNECTED
విజేత
శనివారం ఏప్రిల్ 27,2024

## మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపు ఖాయం సుంకు కుమార్



అక్షర విజేత గజ్వేల్ :- రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న రఘునందన్ రావు గెలుపు ఖాయం అని బీజేపీ సీనియర్ నాయకుడు సుంకు కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో సీనియర్ బీజేపీ నాయకుడు సుంకు కుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కేంద్రంలో మళ్లీ బిజెపి పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని మోడీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన భవ్య రామమందిరం అయోధ్యలో అత్యంత అద్భుతంగా నిర్మించిన ఘనత మోడీ సర్కార్ దే అని హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని గుడి నిర్మాణం చేసిన బీజేపీ పార్టీకి ప్రతి ఒక్క హిందువు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘుందన్ రావు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## వైభవోపేతంగా శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు



అక్షర విజేత ఎర్రుపాలెం: మండల కేంద్రం ఎర్రుపాలెంలో నూతన శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం జరిగింది. గత మూడు రోజుల నుంచి అర్చకులు రాజేశ్వరి శాస్త్రి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం 11 గంటల29 నిమిషాలకు శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కనులు పండుగగా వేదమంత్రోత్సవాలు నడుమున అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ ఉత్సవ వేడుకలలో మహిళలు వివిధ గ్రామస్తులు ప్రముఖులు అత్యంత భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారి కృపా కటాక్షములను పొందుకున్నారు. అనంతరం స్వామివారి ప్రతిష్ట సందర్భంగా విచ్చేసిన భక్త జనాలకి కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

## లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు

### 60 వేల నగదును సీజ్ చేసిన ఎస్సై మధుకర్ రెడ్డి




మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, సిబ్బందితో కలిసి మర్కుక్ గ్రామ శివారులో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించగా కానమైన రాజు, గ్రామం శివారు వెంకటాపూర్, తన వాహనంలో 60,000/- వేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్లుచుండగా సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పై సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది. అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గంలో విస్తృత గా ఎన్నికల ప్రచారం.

## ఆరు గ్యారంటీ ల ఆమలు -విధానాలతో కాంగ్రెస్ కేంద్రంలో అధికారం చేపడుతుంది.





విజేత భద్రాద్రి కోత్తగూడెం బ్యూరో. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేసిన విధంగానే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుంది భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నేఅభివృద్ధి కోసం పరితపించే పోరిక బలరాం నాయక్ ని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారు.మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ. గత పదిసంవత్సరాలుగా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని మళ్లీ ఇంకో ఐదు ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కి పోకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని కూడా అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి విచ్చే విధంగా ప్రజలు దీవించాలని.భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారా ఎమ్మెల్యే నిధులు ఎంపీ నిధులు తెచ్చుకుని భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం ఉందని.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రివర్యులుగా ఎపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నందున వారి ముగ్గురు సహకారంతో భద్రాచలం నియోజకవర్గని వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎన్నికల అయన ప్రచారంలో ప్రజలకు వివరించారు.ప్రజలతో మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.దక్షిణ అయోధ్యగా పేరుగాంచి నటువంటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ పదియేలు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అభివృద్ధి పై ఆలోచన లేకుండా ర భద్రాచల రామాలయాన్ని విస్మరించారని.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగిణ భద్రాచలంలో కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేసి తీరుతుందని.పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా తిరుమల తిరుపతి యాదాద్రి తరహాలో గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం లాగా రామాలయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన ప్రజలకుధ వివరించారు.ఎన్నికల ప్రచారంలోటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము రాగం సుధాకర్ ఆలీ పాషా నర్రా రాము దుద్దుకూరు సాయిబాబా గండేపల్లి హనుమంతరావు ఎండి నవాబ్ అన్నేం రామిరెడ్డి అన్నేం వెంకటేశ్వర రెడ్డి మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి తుమ్మల రాణి ఒంగోలు దేవకి కట్టా కళ్యాణి పద్మప్రియ రూపా దేవి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు.

## పాలు ఇచ్చే ఆవుని కాదని నడ్డి మీద తన్నే ఆవును తెచ్చుకున్నాం:: పి సుబ్బరాయన్



అక్షర విజేత విశాఖ బ్యూరో:: పాలు ఇచ్చే ఆవు లాంటి చంద్రబాబు ని కాదని నడ్డి మీద తన్నే జగన్ లాంటి ఆవుని తెచ్చుకున్నామని ఇది మేము చేసిన పెద్ద తప్పు అని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయుడు అన్నారు, శుక్రవారం విజయఎఫ్ లో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగ సంఘాలు, పెన్షనర్లు సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు సీఎం జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తూ ఉద్యోగులను మోసం చేస్తున్నాయని, సీఎం ఏం చేశాడని పాలాభిషేకాలు చేస్తున్నారని, ఈ సంఘాల నాయకులు వైసిపికి కార్యకర్తలుగా తయారయ్యారని, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించకుండా మౌనం పాటిస్తున్నారని, అందుకే పెన్షనర్ల సమస్యపై పోరాటం చేయడానికి నిర్ణయించుకుని దానిలో భాగంగానే ఆంధ్ర పెన్షనర్ల పార్టీని ఏర్పాటు చేశామన్నారు, చంద్రబాబు అవసరాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు అందరూ గుర్తించారని, రాష్ట్ర విభజన జరిగినా తరువాత రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా కూడా ఉద్యోగులకు చంద్రబాబు 43% ఫిట్మెంట్ ఇచ్చారని పది నెలల బొకాయిలు విడుదల చేశారని అటువంటి చంద్రబాబును కాదని జగన్మోహన్ రెడ్డిని బలపరిచి తప్పు చేశామన్నారు, చేసిన ఈ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను చైతన్యవంతుల్ని చేయడం ద్వారా రాష్ట్రానికి చంద్రబాబు అవసరాన్ని వారికి తెలియజేస్తున్నామని అన్నారు, జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడేది చంద్రబాబు ఒక్కడేనని వైయస్సార్సీపి ప్రభుత్వంలో ఉద్యోగులు పెన్షనర్లు పడిన ఇబ్బందులు ఇంతకుముందు ఏ ప్రభుత్వంలోని పడలేదని, ఉద్యోగ సంఘాల నాయకుల అసమర్ధతతో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్రంలో సుమారు మూడు లక్షల 87 వేల మంది ప్రభుత్వ పెన్షనర్లు ఉన్నారని వీరు కాకుండా ఆర్టీసీ, మున్సిపల్ ,పంచాయతీ, సహకార శాఖ, జిల్లా పరిషత్, స్థానిక సంస్థల పెన్షనర్లు లక్షల్లో ఉన్నారని, జగన్ సీఎం అయ్యాక ఆరు ఏడు నెలలు మాత్రమే ఫంక్షన్ ఒకటో తేదీన మా ఖాతాల్లో వేసే వారని ప్రస్తుతం పెన్షన్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, వీరిలో చైతన్యం తీసుకురావడం ద్వారా చంద్రబాబు మన రాష్ట్రానికి ఎందుకు అవసరమో వివరిస్తున్నామన్నారు, ఈ సమావేశాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలో భారీ స్పందన కనబడుతుందని, వచ్చే నెల 9న పులివెందులలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా సుబ్బరాయన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో బి పెద్దన్న గౌడ్ (జనరల్ సెక్రెటరీ) టీ నాగభూషణం (ట్రెజరర్) పిఎస్ఎన్ మూర్తి (సెక్రటరీ) కే వెంకటేశ్వరరావు (జాయింట్ సెక్రెటరీ) తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కలవపూడి శివ నామినేషన్....

## జనమే నా కుటుంబం....జనమే నా సైన్యం

### ప్రత్యర్థుల కళ్ళు చెదిరాయి..

### ఉండి మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు...



అక్షరవిజేత,భీమవరం: జనమే నా కుటుంబమని, ప్రతిక్షణం జనం కొసమే పని చేస్తానని ఉండి మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు ( కలవపూడి శివ) అన్నారు. గురువారం ఆయన ఉండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ముందుగా వారి స్వగృహం కలవపూడి నుంచి జువ్వలపాలెం, ఏలూరుపాడు, ఆకివీడు, చెరుకువాడ, ఉండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకుని నామినేషన్ వేశారు. దారిపొడవునా వేలాదిమంది అభిమానులు ఆయన వెంట తరలివచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. మీరంతా అదరించాలని, మీ అందరి ఆదరణతో ఉండి ఎమ్మెల్యేగా గెలుస్తానని నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ముదుండి రాంబాబు, మంతెన చంటి రాజు, సాగిరాజు సాంబ శివరాజు, మోపిదేవి నాగ శ్రీనివాస్, బురిడీ రవిబాబు, వేగేశ్న అనంత లక్ష్మి, వత్సవాయి సుజాత, పద్మావతి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.






# చిగురుమామిడి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ రావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర విజేత : చిగురుమామిడి:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంబానీ, అదానిల వద్ద మురుగుతున్న ప్రజాధనాన్ని వెలికి తీసి, ఎవరి సొమ్ము వారికి అప్పగిస్తామని, ఆ బాధ్యత కేంద్రంలో అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఆకాంక్షిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని చిగురుమామిడి మండల కేంద్రాల్లో వేలాదిమంది కార్యకర్తలతో నిర్వహించిన భారీ రోడ్ షో అనంతరం మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్స్ లో పార్టీ శ్రేణులు, ఓటర్లను ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. 2004నుండి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి దేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిందని, అనంతరం కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలో ప్రజలను హరిగోస పెట్టుకున్నయని విమర్శించారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి నిత్యవసర ధరలు చుక్కలు చూపిస్తున్నాయని ఆరోపనతో అధికారంలోకి వచ్చి, పదేళ్లలో దేశాన్ని దోచుకొని అదానీ, అంబానీలకు దారదత్తం చేసిందని విమర్శించారు. పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడంతోపాటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తూ మహిళల మనసుల్లో ఆదిరాభిమానాలు చురగొందని పేర్కొన్నారు. ఇక ఆగస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి ఇస్తామని కాంగ్రెస్ శ్రేణులు గల్ల ఎగరేసుకొని చెప్పాల్సిందిగా సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేరువు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఎదిగానని, నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవుడి పేరు చెప్పి ఓట్ల అడిగే మూరు?లను దరిదాపులకు కూడా రానివ్వ వద్దని ఓటర్లకు సూచించారు. జిల్లా



మంత్రిగా తనతోపాటు ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్జిలు మాజీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కలిసి రాజేందర్ రావుని ఎంపీగా గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆదేశానుసారం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి పొన్నంతో పాటు అభ్యర్థి రాజేంద్ర రావుకు ఆయా మండలాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్కో గ్రామంలో అర కిలోమీటర్ మేర జనాలతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,జడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్,నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, నాయకులు మాచమల్ల రమణయ్య,ఎనగందుల లక్ష్మణ్, దొబ్బల బిక్షపతి,గుంటి ఎల్లయ్య, ఖాతా తిరుపతి,మాచమల్ల కిషోర్, వంగ కనకయ్య,కార్యకర్తలు నాయకులు పలు గ్రామాల అధ్యక్షులు పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## 40.400 లీటర్ల బీరు బాటిల్లు, విస్కీ బాటిల్స్ స్వాధీనం



అక్షర విజేత గజ్వేల్ :-

గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో తేదీ: 25-04-2024 రాత్రి 10:00 గంటలకు మహమ్మద్ మథిన్, తన కిరాణా షాప్ లో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసులు కలసి రైడ్ చేసి 40.400 లీటర్ల బీరు బాటిల్లు, విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఇండ్లలో, హెూటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# జాబ్ మేళాలో సత్తా చాటిన చొప్పదండిశ్రీ చైతన్య విద్యార్థులు



అక్షర విజేత,చొప్పదండి:

ప్రముఖ ఎం ఎస్ ఎన్ ఫార్మా కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో చొప్పదండి పట్టణానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉద్యోగం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ తెలిపారు. ఐదు రౌండ్లు చేదించి ఉద్యోగం సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఇందులో ఎంపిక అయినటువంటి విద్యార్థులు ఉద్యోగంతో పాటు బిట్స్ పిలానీలో ఉచిత డిగ్రీ అవకాశం కంపెనీ యాజమాన్యం కల్పిస్తుందని జాబ్ మేళా నిర్వహించిన హెచ్ఆర్ జయ ప్రకాష్ , శేఖర్ లు విద్యార్థులకు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులతో పాటు కళాశాల గణిత ఉపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.



# యువత ఆలోచించండి... కొల్చారం కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు





అక్షర విజేత పటాన్చెరు

ఈ పార్లమెంటు ఎన్నికలలో యువత ప్రస్తుత రాజకీయాలపై ఒక్కసారి ఆలోచన చేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి కొల్చారం మండలం కేంద్రంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మహిళ ఇన్చార్జి సుజాత సత్యం, సుహాసినిలతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలోని పార్టీలు కొన్ని యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఓట్ల కోసం లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని అసత్యపు ప్రకటనలు చేసి, ఆయా పార్టీలు పబ్బం గడిపాయని పేర్కొన్నారు. ఏకైకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే యువతకు మేలు జరుగుతుందన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్, బిజెపి అధికారంలో ఉండి, ప్రజలకు ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చిందా ? అని ప్రశ్నించారు. ఆయా పార్టీకి ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పేదల పక్షాన నిలుస్తుందన్నారు. దేశానికి ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ కుటుంబం బడుగు బలహీన వర్గాల బిడ్డ అయిన తనకు ఎంపీ టికెట్ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెదక్ గడ్డం నుంచి గెలిచి ప్రధాని అయిన ఇందిరా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, అలాంటి మెదక్ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపించుకోవాల్సిన ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపీగా గెలిచాక ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా దోహదం చేస్తానని అన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి, పార్లమెంటుకు పంపాలని నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, ముఖ్య నాయకులు ప్రవీణ్ రెడ్డి, పెంటారెడ్డి, రంగంపేట సర్పంచ్ బండి రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్, శేఖర్, కృష్ణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి పనైపోయింది, టిడిపి గాలి వీస్తుంది

## ఐప్యాక్ సర్వేలన్నీ బోగస్
## సిద్ధం సభలకు 700 కోట్లు ఖర్చు
## పల్నాడులో టిడిపికి జనం ప్రభంజనం
## ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

అక్షర విజేత,పల్నాడు బ్యూరో:

రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పని అయిపోయిందని,వైసిపి చేసే అసత్య ప్రచారాల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు విమర్శించారు. రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో ఎంపి లావు వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాల్ని ఘాటుగా ఖండించారు. రొంపిచర్లలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సిద్ధం సభల నిర్వహణకు అక్షరాల 700 కోట్లు ఖర్చు చేసిందని, అయినా జనం రాక గ్రాఫిక్స్ లు పెట్టి ప్రజలను మాయ చేస్తున్నారని విమర్శించారు.వైఎస్ఆర్సిపి నిర్వహించే ప్రతి సభలకు, ఆఖరికి నామినేషన్ కార్యక్రమాలకు కూడా ప్రలోభాలతో జనాన్ని తరలించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసిపి కోసం పనిచేస్తున్న ఐ ప్యాక్ టీం సర్వేలన్నీ భోగస్ అని, వాళ్ళు చేసే ప్రచారాలన్నీ అసత్యమేనని చురకలు అంటించారు. సర్వేలతో వారి ఎమ్మెల్యేల్ని,నాయకులను మోసం చేయడంతోనే పాటుగా ఆఖరికి ముఖ్యమంత్రిని కూడా ఊహల్లోకి తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. వైసీపీలో ఉన్నప్పటికీ నేను ఎవరి మీద విమర్శలు చేయలేదని,ఈరోజు నా జోలికి వస్తూ నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నేను నా కష్టాన్ని నమ్ముకుని, పల్నాడు ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళ్తున్నానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గాలి టిడిపి వైపునకి తిరిగిందని, ఎక్కడ చూసినా సభలకు, కార్యక్రమాలకి స్వచ్ఛందంగా ప్రజలు తరలివస్తున్నారని, వైసిపి మాదిరి ప్రలోభాలు ఎక్కడ గురి చేయట్లేదని పేర్కొన్నారు.రైతు ఒక పంట కోసం ఏ



విధంగా కష్టపడతాడో పల్నాడు కోసం, ప్రజల కోసం అంతే నేను కష్టపడుతున్నానని, ప్రజలు మావైపే ఉన్నారని గట్టిగా మాట్లాడారు.మే 13 వరకు ప్రతి టిడిపి కార్యకర్త, నాయకుడు కష్టపడుతూనే ఉండాలని, ఎట్టి పరిస్థితిలో టిడిపి గెలుపు సాధిద్దాం అని పిలుపునిచ్చారు.

## ప్రగతి ఉన్నత పాఠశాల'లో ఘనంగా ఆశాంకుర కల్చరల్ డే వేడుకలు



అక్షర విజేత, రాయికల్:
రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆశాంకుర -2024 కల్చరల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటో బహుకరించారు.అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి,మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పప్పెట్ డాన్స్, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే నృత్యం, కాంచన నృత్యం, తండ్రి కూతుర్ల ప్రేమను తెలిపే పాటలు,జానపద నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాఠశాల పై ఉన్న నమ్మకమే ఆశాంకుర మని, విద్యార్థులలో దాగి ఉన్న నృత్య కళలను వెలికి తీయడం కోసమే ఆశాంకుర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువ, మెమోంటో తో యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 138వ మే డే ను జయప్రదం చేయండి

**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**




అక్షర విజేత మరిపెడ:-
ప్రపంచవ్యాప్తంగా 138వ మేడేను శ్రామిక కార్మిక వర్గాలు రైతు లేబర్ యూనియన్ వర్గాలు మేడేను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలన్నీ ఏకమై 138వ మే డే విజయవంతం చేయాలని 1867 మొదటి మేడే కార్మిక సంఘాలుగా ఏర్పడి జరపడం జరిగింది 12 గంటలు ఉన్న పని దినాన్ని ఎనిమిది గంటల పరిధినాలపై కదం తొక్కిన కార్మిక కార్మిక వర్గాలు మేడే ద్వారా సాధించుకొని విజయవంతమైనాయి భారత దేశంలో పెట్టుబడిదారుల పాలను అంతం చేసి ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేయడమే కార్మిక ప్రధాన లక్ష్యంభారతదేశంలో 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గాలు దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసిన బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి శ్రామిక కార్మిక వర్గాల అనుకూలమైన ఇండియా కూటమిని అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న ఏఐసిటియు నాయకులు నారాయణ అంజి వెంకన్న పాక ఎంకన్న రమేష్ సైదులు బద్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలపై యుద్ధానికి బయలుదేరిన గులాబీ అధినేత కేసీఆర్



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి గ్రామ సమీపంలో తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నేతలతో మహబూబ్ నగర్ పార్లమెంట్ ప్రచారానికి బయలుదేరారు. ముందుకు పోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్ మెడలు వంచి, దొంగ హామీలతో ప్రజలను బురిడీ కొట్టించిన కాంగ్రెస్ పార్టీ నీ ఓడించే దిశగా పయనమై షామీర్పేట్, షాద్ నగర్,బాలానగర్, జడ్చర్ల క్రాస్ రోడ్ మీదుగా మహబూబ్ నగర్ రోడ్ షోలో ప్రజారానికి తన ప్రచార వాహనం అయిన బస్సులో బయలుదేరారు.

# భీమవరం పట్టణాన్ని సుమారు 130 కోట్లతో అభివృద్ధి చేశాం....

**-కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్లకు పెంచాం...**

**-2053 లక్ష్యంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సౌకర్యాలకు చర్యలు తీసుకున్నాం...**

**-అండర్ టన్నెల్స్ తో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాం....**

**-ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..!**



అక్షరవిజేత,భీమవరం:
భీమవరం పట్టణాన్ని 2019 నుండి 2024 వరకు ఈ 58 నెలల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని ఒకటి, రెండు, నాలుగు, ఐదు వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణంలో సుమారు 130 కోట్లకు పైబడి నిధులతో రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో కూడా తాను చేసిన అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పట్టణానికి ప్రతిరోజు కోటి లీటర్ల మంచినీరు ప్రజలకు సరఫరా చేస్తుండగా, దీని సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్ల వరకు పెంచడం జరిగింది అన్నారు. ఈ విధానంతో రాబోయే రోజుల్లో భీమవరం పట్టణంలో 24 గంటల పాటు త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అదే మాదిరిగా 2053 సంవత్సరం నాటికి పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అమృత పథకం మూడో విడతగా 48 కోట్ల నిధులను మంజూరు చేయించి త్రాగునీటికి సంబంధించి ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. పట్టణంలో రైల్వే గేటు ఉన్న ప్రతి చోట కూడా అండర్ టన్నెల్స్ ను నిర్మించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని వెల్లడించారు. అదే కోవలో ఈ 58 నాల కాలంలో భీమవరంలో ప్రత్యేకంగా భూమిని సేకరించి సుమారు 8 వేల మందికి పైబడి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యంగా విస్సాకోడేరు జగనన్న లేఅవుట్లో లబ్ధిదారులు పెద్ద ఎత్తున గృహాలను నిర్మించుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో బైపాస్ రోడ్ లో ఉన్న రైల్వే గేట్ వద్ద, వీరవాసరం, నరిసింహపురం, కోడవల్లి రైల్వే గేట్ వద్ద అండర్ టన్నెల్స్ ను కూడా నిర్మించడానికి తన ప్రతిపాదనపై రైల్వే ఉన్నత అధికారులు ఇటీవలే ఆ గేట్లను ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందన్నారు. ఇలా భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న తనకు ఎన్నికలలో ప్రజలు మరోసారి అఖండ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ముత్యాల బాబులు, రామిశెట్టి జయ సూర్య, పాలవెల్లి మంగ, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కృష్ణంరాజు , అల్లూరి రాజేష్ నాగవల్లి, గాదిరాజు రామరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, పేరిచర్ల విజయ నరసింహారాజు, తిరుమాని ఏడుకొండలు, కోమటి రాంబాబు, కలిదిండి ఫణి, జల్లా కొండయ్య, మద్దాల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ




అక్షర విజతే, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10 మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందు పర్చకపోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు. నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్ కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం.డీ.షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితావాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి.మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ఎలిస్ వజ్ ఆర్ ర్యాండమైజేషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, మే 1, 2 వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు.మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, మే 1, 2 వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.






## విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి డీఐఈఓ రవి కుమార్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని, అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని, మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని, అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని నిజామాబాద్ జిల్లా డిఐఈఓ రవి కుమార్ అన్నారు. 21వ తేది నాడు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులకు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్షలో ప్రతిభను కనుబరించినటువంటి విద్యార్థులకు శుక్రవారం నిజామాబాద్ డీఐఈఓ రవి కుమార్ చేతుల మిదుగా బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం నాయకుడు నవిన్, ఏఐవైఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్, విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## గాగిలాపూర్ లో భూ పంచాయతీ లాభోదిబో అంటున్న భాదితులు

### ధరణి తెచ్చిన తంటాతో వివాదం



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గగిలాపూర్ లో భూ పంచాయతి ముదురుతుంది. గాగిలాపూర్ లోని సర్వే నంబర్ 235లో 1969 నుండి గాగిలా పూర్ గ్రామానికి చెందిన మోర రాజయ్య,నర్సింలు,గణేష్ పేర్లపై ఉండగా ఇటీవల వచ్చిన ధరణితో ఎన్నో సంవత్సరాల క్రితం వున్న సయ్యద్ రహీమ్ పాషా పై రావడంతో వివాదం మొదలైంది. రహీమ్ కుమారులు ఇతరుకు విక్రయించగా ప్రస్తుతం వివాదం మరింత జాటిలమైంది. భూ వివాదం కాస్తా పోలీస్ స్టేషన్ కి చేరింది. కాగా వివాదంలో వున్న గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఆరుగురిపై దుండిగల్ పోలీసులు కేసు వేరే సర్వే నంబర్ లో గొడవకు దిగారని ఆరోపిస్తూ కేసు నమోదు చేసి పలువురిని రిమాండ్ కి తరలించారు. అక్రమంగా తమాపై కేసు నమోదు చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణి కన్నా ముందు మాపేరు పై భూమి ఉందని, మాతాత ల కాలం నుండి భూమిని సాగుచేశామని మోర గోపాల్ అనే భాదితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మహేష్ ను శంషాబాద్ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసిన -సీఐ నీలం రవి




అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండల కేంద్రానికి చెందిన బావు మహేష్(19) తండ్రి తిరుపతి పై 2018 సంవత్సరంలో పలు సెక్షన్లలో కేసు నమోదు కాగా మహేష్ కేసు నుండి తప్పించుకోవడానికి బయటి దేశం వెళ్ళి శుక్రవారం ఇండియాకి తిరిగి వస్తున్నాడున్న సమాచారంతో డిఎస్పి రఘు చందర్ ఆదేశాలతో సీఐ నీలం రవి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో మహేష్ కేసు నుండి తప్పించుకోవడానికి బయటి దేశం వెళ్ళి శుక్రవారం ఇండియాకి తిరిగి వస్తున్నాడున్న సమాచారంతో డిఎస్పి రఘు చందర్ ఆదేశాలతో సీఐ నీలం రవి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి నేరస్తుడిని కోర్టు లో హాజరుపరచారు.

## శంకర్ పల్లి మండలం లో కాంగ్రెస్ లోకి భారీ వలసలు...

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన.**

**చేవేళ్ల నియోజవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్.**

**ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి.**




అక్షరవిజేత, శంకర్ పల్లి
శంకర్ పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన ముస్లిం మైనార్టీ సహోదరులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల నియోజకవర్గం లో భారీ మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని పార్టీలకు అతీతంగా కలుస్తూ, వారిని కాంగ్రెస్ లోకి రప్పించడం లో భీమ్ భరత్ అహర్నిశలు కష్టపడుతున్నారు అని దానికి రోజు రోజుకు ఆయా పార్టీల నుంచి గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ భీమ్ భరత్ నాయకత్వం పై నమ్మకం తో కాంగ్రెస్ లోకి భారీగా చేరుతున్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న భీమ్ భరత్ నాయకత్వ పార్టీల నాయకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ క్రమం లో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తున్న భీమ్ భరత్ వెంట నడవడానికి వారంతా పార్టీలకు అతీతంగా తమ సంపూర్ణ మద్దతును తెలిపి భీమ్ భరత్ నాయకత్వం లో పనిచేయడానికి భారీగా కాంగ్రెస్ లోకి తరలి వస్తుండటం భీం భరత్ కృషికి నిదర్శనం. ఆ క్రమంలోనే శుక్రవారం రోజున భీమ్ భరత్ శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నాయకులు, మాజీ సర్పంచ్ లు తమ అనుచరులతో భీమ్ భరత్ సమక్షం లో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా భీమ్ భరత్ వారిని సగౌరవంగా పార్టీ లోకి ఆహ్వానించారు. తన నాయకత్వం పై నమ్మకం తో, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తానని వాగ్దానం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ తో విజయం సాధించి తమ సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల్, మున్సిపల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం పరిసర ప్రాంతాలలో టి.డి.పి మాజీ ఎమ్మెల్యే అంజిబాబు ఎన్నికల ప్రచారం..

**జనసేన టీడీపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి....**

**పులపర్తి. రామాంజనేయులు (టి.డి.పి మాజీ ఎమ్మెల్యే అంజిబాబు).**

**తాగునీరు పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థలపై నిర్లక్ష్యం**



అక్షరవిజేత,భీమవరం:
అధికారంలోకి వస్తే గ్రామాలను శాస్యశ్యమలం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, వెంకటతిప్ప, కోమటితిప్ప (నార్త్ ) గ్రామాలలో ఉమ్మడి అభ్యర్థి అంజిబాబు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమవరం గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనలో జగన్ ప్రభుత్వం విఫలమైందని, గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం వ్యవస్థలపై నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. భీమవరం నియోజవర్గ అభివృద్దే ద్యేయంగా పదేళ్ల పాలన చేశామని, ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే భీమవరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాక్షస అరాచక పాలనతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారని, ఇక ఆ పాలనకి స్వస్తి చెప్పడానికి కూటమి ఏర్పడిందని, కూటమి విజయం తథ్యమని అన్నారు. రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే అంజిబాబు కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు రేవు వెంకన్న, కార్యదర్శి కౌరు పృథ్వి శంకర్, జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు, మోకా శ్రీను, కత్తుల నిలేంద్ర, మాజీ సర్పంచులు, జనసేన, టీడీపి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యాక్షులు మొలక్కలపల్లి పరుషరాముడు మాదిగ




అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండలం కేంద్రంలో అంబేద్కర్ భవనంలో ఎంఎస్ఎఫ్ వీపనగండ్ల మండల అధ్యక్షులు దయ్యపు కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలక్కలపల్లి పరుషరాముడు మాదిగ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్లు ఎబిసిడి వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అందుకు మాదిగ విద్యార్థులకి చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు విచ్చేసి మీకు తోడుగా ఉంటాడని తెలియజేయడమే కాకుండా త్వరలోనే వర్గీకరణ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.కాబటి 27వ తేదిన ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి.ఈ కార్యక్రమంలో మాదిగ బండారు విష్ణు మాదిగ,దయ్యపు కృష్ణ మాదిగ,గడమీది శ్రీరామ్ మాదిగ,జొల్లు సంజీవ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న వికారాబాద్ కు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రాక

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఏప్రిల్ 30న వికారాబాద్ కు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వస్తాడని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు.మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ మాదిగ మాదిగ ఉప కులాలు మద్దతు ఇచ్చి ఓట్లు వేసి గెలిపించాల్సిన బాధ్యత మాదిగ మాదిగ ఉపకులాలదని తెలియజేస్తూ నరేంద్ర మోడీ హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత జరుగుతుందని అది రేపో మాపో రిజల్ట్ వెలుపడే అవకాశం ఉంది కావున అది బిజెపి వల్లనే సాధ్యమవుతుందని తెలియజేస్తూ కృతజ్ఞత భాగంగా మనమందరం మోడీ కి మద్దతు ఇచ్చి బిజెపి గెలుపులో ఉండాలని వికారాబాద్ జిల్లా మాదిగ మాదిగ ఉపకులాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అనంతయ్య, నర్సింలు, మహాజన సోషలిస్ట్ పార్టీ మోమిన్ హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత జరుగుతుందనిమాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అనంతయ్య, నర్సింలు, మహాజన సోషలిస్ట్ పార్టీ మోమిన్ హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత జరుగుతుందని అది రేపో మాపో రిజల్ట్ వెలుపడే అవకాశం ఉంది కావున అది బిజెపి వల్లనే సాధ్యమవుతుందని తెలియజేస్తూ కృతజ్ఞత భాగంగా మనమందరం మోడీ కి మద్దతు ఇచ్చి బిజెపి గెలుపులో ఉండాలని వికారాబాద్ జిల్లా మాదిగ మాదిగ ఉపకులాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అనంతయ్య, నర్సింలు, మహాజన సోషలిస్ట్ పార్టీ మోమిన్ పెట్ మండల ఇన్చార్జి సమృద్ధి మరియు మాదిగ స్టూడెంట్ నాయకులు నాగారం ఆనంద్, మరియు సాయి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం ఏప్రిల్ 27,2024
హైదరాబాద్

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి వాణి



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం రామన్నపేట,తాటిపెల్లి గ్రామాల్లోని ఐకెపి సెంటర్,రాంపూర్ గ్రామంలోని పిఏసిఎస్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి బి.వాణి పరిశీలించారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,సెంటర్ ఇ%శీ%చార్జిలకు పలు సూచనలు చేశారు.
మండల రైతువేదికలో ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వానకాలముకు అన్ని రకాలుగా సన్నదము కావాలని తెలిపారు.లైసెన్సులకు సంబంధించి కాల పరిమితి కాకముందే రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.రైతులకు కొనుగోలు రసీదులను ఇవ్వాలని,ఎరువులకు సంబంధించి ఈ పాస్ ద్వారానే అమ్మకాలు జరపాలని తెలిపారు.పలు ఎరువుల షాపులను తనిఖీ చేసి ఈపాస్ మరియు నిలువలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె చంద్ర దీపక్ మరియు ఐ కెపి సెంటర్ నిర్వాహకులు,ఫర్టిలైజర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వినోద్ కుమార్ ని గెలిపించాలి

**6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**

**బండి సంజయ్ కరీంనగర్ కు చేసింది ఏమీ లేదు**

**మాజీ ఎమ్మెల్యే రవి శంకర్**



అక్షర విజేత మల్యాల కొండగట్టు

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపేల్లి వినోద్ కుమార్ మద్దతుగా గురువారం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఉపాధి హామి కూలీలతో పని చేసి,వడ్ల కోనుగోలు కేంద్రాలలో,గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ కెసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపెల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మద్దుట్ల పిఏసిఎస్ చైర్మన్ మధు సుధన్ రావు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గ్రావిటీ కళాశాల ప్రభంజనం

### జాతీయస్థాయిలో 370 వ ర్యాంకు సాధించిన కాళేశ్వరం విద్యార్థి.



అక్షర విజేత, మహాదేవపూర్:

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన గాడి పెల్లి అంజయ్య తండ్రి మొండయ్యఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గ్రావిటీ జూనియర్ కళాశాల(హన్మకొండ) లొ ఆలిండియా 370 ర్యాంక్ సాధించింది చరిత్రలో నిలిచాడని తన విజయకేత˘నంతో గ్రావిటీ కళాశాల పేరు నిలబెట్టాడని గ్రావిటీ కళాశాల చైర్మన్ దబ్బేట మహేష్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ విద్యార్థి మహాదేవపూర్ గ్రీన్ వుడ్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేయడం జరిగింది. మంచి ఫలితాలు సాధించడం పట్ల గ్రావిటీ కాలేజీ యజమాన్యం అతనిని సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. తమ గ్రామానికి చెందిన విద్యార్థి ఇంత గొప్ప ర్యాంకు సాధించడం పట్ల గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తూ అతని అభినందించారు.

# క్రీడ అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తా

**-సీఎం రేవంత్ రెడ్డి క్రీడలంటే ఆసక్తి**
**-నిజామాబాద్ అంటేనే క్రీడాకారుల గడ్డ**
**-ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**
**-ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

తాను బ్లాక్ బెల్ట్ క్రీడాకారుడినని, క్రీడల కోసం ఎంపీ ఎలక్షన్ తరువాత నిధులు కేటాయించి నిజామాబాద్ అంటేనే స్పోర్ట్స్ కు అడ్డగా మారుస్తానని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా నగరంలోని ఆర్మూర్ రోడ్ లోని రిలయన్స్ హాల్ లో ఏర్పాటు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రీడలపై ఎంతో ఆసక్తి ఉందని, క్రీడల కోసం నిధులు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిజామాబాద్ లో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు క్రీడాకారులు ఉన్నారని, జాతీయ స్థాయికి ఎదిగినప్పటికీ నిజామాబాద్ లో వారికి ప్రాక్టీస్ కోసం స్టేడియం లేకపోవడం, బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా స్టేడియం ఏర్పాటు చేస్తామని అన్నారు. పాత కలెక్టరేట్ మైదానంలో కళ భవనం స్థలంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జీవన్ రెడ్డి లాంటి గొప్ప శక్తి గెలిస్తే క్రీడల కోసం నిధులు తేవడంలో ముందుంటారన్నారు. ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ అంటేనే క్రీడాకారుల గడ్డ అని, ఇక్కడి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారని, క్రీడాకారుల కోసం క్రీడా ప్రాంగణాలు గానీ, ప్రాక్టీస్ కోసం స్టేడియం లేకపోవడం నా దృష్టికి వచ్చిందని ఎన్నికల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిజామాబాద్ నడి ఒడ్డున స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరెన్నో పథకాల సాధిస్తారని ఇక్కడి నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఎండల సౌందర్య, గూగుల్ సౌమ్య, నిఖత్ జరీనాలు నిదర్శనం అన్నారు. క్రీడ అభివృద్ధి కి నా వంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఎంపీగా అరవింద, కవిత క్రీడాకారులకు స్టేడియం కట్టించడంలో విఫలమయ్యారని అన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ నరాల రత్నాకర్ మాట్లాడుతూ పాత కలెక్టరేట్ మైదానంలో కళ, భవనం స్థానంలో ఇంటిగ్రేటెడ్ స్టేడియం కట్టాలని ఆలోచన చేస్తున్నామని, ఎలక్షన్ తరువాత మీ నుంచి నిధుల ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అరు ఎకరాలలో స్థలం ఉన్నదని దాని అభివృద్ధి కోసం కృషి చేయలని కోరారు.ఈ సందర్భంగా కొచ్ నిఖత్ జరీనా తండ్రి జామిల్, ఉసముద్దీన్, నాగరాజులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎ.లింగయ్య జనరల్ సెక్రెటరీ బొబ్బిలి నర్సన్న, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,భక్తవత్సలం, జావిద్ అక్రమ్, ప్రవీణ్ రెడ్డి, కైసర్, ఇన్స్టెక్టర్ ప్రెసిడెంట్ కేశవ వేణు, రెజ్లింగ్ సెక్రటరీ సురేష్, తైక్వాండో జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్, ఐటి తైక్వాండో జిల్లా సెక్రెటరీ వినోద్, వివిధ క్రీడల సంఘాల ప్రతినిధులు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజ్ బ్రిడ్జి కుంగుబాటుతో సరిహద్దు ప్రజల ఇక్కట్లు

**-అంతర్రాష్ట వంతెన కావడంతో అత్యవసరాలకు ఇదే వెసులుబాటు**
**-రాకపోకలు నిలిపివేసిన ఎల్ అండ్ టి సంస్థ.**





అక్షర విజేత, మహాదేవపూర్:

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద బ్రిడ్జి కుంగుబాటుతో ఇరు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంతరాష్ట్ర వంతెన కావడంతో ఇరు రాష్ట్రాల ప్రజల అత్యవసరాలు నిత్యం పనులకు బ్రిడ్జ్ ద్వారా రాకపోకలు జరిగేవి . వారి నిత్య అవసరాలు ప్రజలు తీర్చుకునేవారు. ఈ బ్రిడ్జి కాకముందు గతంలో గోదావరిలో పడవల ద్వారా నిత్యం ప్రయాణించేవారు. బ్రిడ్జి కావడంతో చుట్టు గ్రామాల ప్రజలకు ఈ యొక్క ప్రయాణం సులభంగా మారింది. మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి వెళ్లి ప్రజలు తెలంగాణలోని పట్టణ ప్రాంతాలలో వాణిజ్య వ్యాపారాలు నిర్వహించడానికి మరియు అత్యవసర పరిస్థితులు ఆస్పటల్ వెళ్లడానికి ఈ వంతెన ద్వారానే రాకపోకలు నిర్వహించారు. గోదావరి అవతలి ప్రాంతంలో తెలుగువారే కావడంతో తెలంగాణ ప్రజలు ఇచ్చిపుచ్చుకునే ఆనవాయితీ ఉంది. పెళ్లిళ్లు ఇలా అనేక శుభకార్యాలకు రాకపోకలు నిత్యం జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం బ్రిడ్జి కుంగి పోవడంతో రాకపోకలు నిషేధించడం జరిగింది. దీంతో చుట్టూ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమ అత్యవసరాలు తీసుకోవడానికి కనీసం టూ వీలర్ వెహికల్ అయినా అనుమతించాలని ఎల్ అండ్ టి సంస్థ అధికారులను ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.

# అంబటిపల్లి అంగన్వాడి కేంద్రాల్లో వార్షికోత్సవ సంబరాలు





అక్షర విజేత, మహాదేవపూర్:

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు. సూపర్వైజర్ మరియు అంగన్వాడీ టీచర్లు శ్రీకళ. విజయలక్ష్మి. పద్మ. విజయ. ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాలు పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అభివృద్ధి సూచిక కార్డులను అందజేసి అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ మెటీరియల్స్ ను ప్రదర్శించి వాటి గురించి తల్లిదండ్రుల వివరించారు. అనంతరం హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి పోషకాహారం పిల్లలకు అందించారు. కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పిల్లలు ఆయాలు పాల్గొన్నారు.






## వడ్డెమాన్ విష్ణువర్మ సంధ్యారాణి ల వివాహ మహోత్సవంలో పాల్గొన్న :మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు



అక్షరవిజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని కోప్పునూర్ గ్రామానికి చెందిన వడ్డెమాన్ విష్ణువర్మ ఆహ్వానం మేరకు కొప్పునూర్ గ్రామంలో వారి ఇంటి దగ్గర జరిగిన వడ్డెమాన్ విష్ణువర్మ సంధ్యారాణి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వధించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,పెబ్బేటి రామచంద్రారెడ్డి,ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్,కొత్త కళ్యాణ్ రావు,జంగ బిచుపల్లి యాదవ్,పసుపుల రంజిత్ కుమార్,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,పెబ్బేటి తేజా రెడ్డి,వడ్డేమాన్ బిచ్చన్న,తగరం రవివర్మ,తగరం కాన్షిరాం,అజీజ్ పాషా,వడ్డెమాన్ విజయ్,తగరం లక్ష్మయ్య,తగరం మైబూసి,తగరం శ్రీను,వడ్డెమాన్ నరసింహ,తగరం నాగరాజు,కత్తి రాధాకృష్ణ,కత్తి శంకర్,వడ్డెమాన్ అశోక్,వడ్డెమాన్ శ్రీనివాస్,షార్పదిన్,తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా నీల వెంకటేశం



అక్షర విజేత కొండపాక
బందారం గ్రామంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాగల దుర్గయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా నీల వెంకటేష్ ను బందారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నిక కాబడిన వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యవేడు లో స్వతంత్ర ఎమ్మెల్యేఅభ్యర్థిగా బరిలో దిగిన విద్యా వేత్త కోళ్ల విజయకుమార్



అక్షర విజేత కెవిబిపురం
సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల పోటీలో భాగంగా తిరుపతి జిల్లా (సత్యవేడు ఎస్సీ రిజర్వుడు స్థానం) లో స్థానికుడు కే వి బి పురం మండలం కలతూరు గ్రామ నివాసి ఉన్నత విద్యావేత్త కోళ్ల విజయ్ కుమార్ (ఎంఎస్సీ, ఎంఫిల్, ఎం ఏ, ఎం ఎస్ డబ్ల్యూ, ఎండివ్) రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు 2024 మే 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికల్లో సత్య వేడు నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ఓటర్లు విద్యా వేత్త కు ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి విజయ్ కుమార్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఆర్థిక పుష్కలం సత్యవేడు నియోజకవర్గంలో పుష్కలంగా ఉన్న నేపథ్యంలో వివిధ పార్టీల్లో నేతలను దిగుమతి చేసుకొని వారిని గెలిపించుకొని వారిని అడ్డం పెట్టుకొని దోచేస్తున్నారని దీని దృష్టిలో పెట్టుకొని ఏడు మండలాల ఓటర్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు ఇంచుమించు ఐదు మండలాల్లో బంధు వర్గం ఉన్న నేపథ్యంలో వారందరి సలహా మేరకు సూచన మేరకు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగినట్లు విజయ్ కుమార్ తెలిపారు స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడగా జీవితాన్ని కొనసాగిస్తానని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు సామాజికవ్యాప్తంగా పేదల పాలిట పెన్నిధిగా పేరున్న విజయ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న నేపథ్యంలో కేవీబీ పురం మండలం తో పాటు మరికొన్ని మండలాల నుంచి ఆయనకు మద్దతు లభిస్తున్నట్లు సమాచారం ఏది ఏమైనప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన ప్రచారాన్ని విజయ్ కుమార్ ప్రారంభించారు

## కోత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





అక్షర విజేత బద్రాద్రి కోత్తగూడెం బ్యూరో.
కొత్తగూడెం నియోజ కవర్గం చుంచుపల్లి మండలంలో కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు జేబీ శౌరి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో పాల్గొన్న కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నా మని వారి గోడు తెలుపు కున్నారుఆనాడు బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక రకాల ఉద్యమాలు కార్యక్రమాలు చేసి నేడు అధికార పార్టీలో గుర్తింపు నోచుకోక సొంత పార్టీలోనే చులకన భావం ఎక్కువైపోయిందని నిరుత్సాహ చెందారని కార్యకర్తల్లో ముఖ్యకంఠంతో పెత్తనం ఎక్కువైనప్పుడు చిత్తగించడం తప్పదని త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారుటిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయానికిఛ తామంతా కట్టుబడి ఉన్నామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది భద్రాది కొత్తగూడెం జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్థ మహిళా సంఘం నాయకురాలు షబానా నియోజకవర్గం అధ్యక్షుడు ఉస్మాన్ ఆలీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షుడు ఉర్సు శివ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుమ్మడి శీను ఏలూరి రాందాస్ హుస్సేన్ హరి సింగ్ శివ సుజాత్ నగర్ మండల నాయకులు మనోజ్ సంగు యాలాద్రి పాల్వంచ నాయకులు బట్టు మురళి నాయక్ అరిగే గోపికృష్ణ జమ్ముల రాజశేఖర్ జొన్నల గడ్డ కోటేశ్వరరావు లక్ష్మీ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ రమేష్ మాజీ ఉప సర్పంచ్ పుల్లయ్య పుల్లయ్య, చుంచుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం పెల్లి వినయ్ శశి వంశీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేవీబీపురం మండల సచివాలయాల ఆకస్మిక తనిఖీలు

### విధుల హాజరు నిర్లక్ష్యంపై సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చిన ఎంపీడీవో రెడ్డయ్య



అక్షర విజేత కెవిబిపురం
ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు కోడ్ ను అనుసరించి అప్రమత్తంగా పనిచేయాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పదే పదే ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కెవిబిపురం మండలంలోని (19 సచివాలయాలు) కొన్ని సచివాలయాల్లో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నట్లు సమాచారం దీంతో కె వి బి పురం మండలం ఎంపీడీవో రెడ్డయ్య శుక్రవారం పలు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు సూరమాల గుంటిపేడు రంగయ్యగుంట రాజుల కండ్రిగ కాట్రపల్లి కె వి బి పురం రాయిపాడు సదాశివ పురం తదితర సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించగా కొన్ని సచివాలయాల్లో సిబ్బంది విధులకు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డయ్య కనుగొని వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం కొంతమందికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో బాధ్యతాయుతంగా ఉద్యోగులు పనిచేయకపోతే శాఖా పరమైన చర్యలు తప్పదని గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగి ఏ సమయానికి విధులకు హాజరవాలో తెలియదా అని హెచ్చరించారు అనంతరం సచివాలయాల్లో సిస్టం పని తీరును సిబ్బంది పనితీరును పరిశీలించారు అదేవిధంగా ఎలక్షన్ కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రతి సిబ్బంది వారి వారి పరిధిలో ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వారి వారి పరిధిలో రాజకీయ నేతల చిత్రపటాలు విగ్రహాలు పూర్తిస్థాయిలో కప్పి పెట్టాలని ఆదేశించారు ఎలక్షన్ కోడ్ జూన్ ఆరవ తేదీ వరకు ఉంటుందని తెలిపారు ప్రధానంగా వేసవి లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో రెడ్డయ్య ఆదేశించారు

## కాళ్ళ గ్రామంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి పి.వి.ఎల్ విస్తృత ఎన్నికల ప్రచారం....

### పి.వి.ఎల్ నరసింహరాజు వైయస్సార్సీపి%ఉ%ఇంచార్జ్ డి.సి.సి.బి చైర్మన్....!



అక్షరవిజేత,భీమవరం:
ఉండి నియోజకవర్గం కాళ్ళ గ్రామంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పి.వి.ఎల్ నరసింహరాజు కాళ్ల గ్రామ నాయకులు కలిసి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది ఐదు సంవత్సరాలలో పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథకాలు ఆంధ్రప్రదేశ్ ప్రతి పేదవానికి లబ్ధి పొందాలని ఇంకా మరిన్ని అభివృద్ధి పథకాలు పేద ప్రజలకు చేరాలంటేమళ్ళీ జగన్ రావాలిని ప్రజలకు కాళ్ల గ్రామ వైయస్సార్సీపి నాయకులు వివరించడం జరిగింది ఉండి నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి అయిన పి.వి.ఎల్ నరసింహారాజుని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అలాగే నరసాపురం పార్లమెంటరీ వైయస్సార్సీపి బలపరిచిన ఎంపీ అభ్యర్థి అయిన గూడూరి ఉమాబాలని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే టిక్కెట్ ,ఎంపీ టిక్కెట్కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాళ్ళ గ్రామవైయస్సార్సీపి నాయకు లు మాజీ సర్పంచ్, గని శెట్టి.పుండ్రయ్యకాంక్షుడు, తాళ్లూరి. మాణిక్యాలరావు, గంటా.బాలసుబ్రహ్మణ్యం,పిట్ట కృపవారం,మొగళ్ల నరసింహారావు, భలే .బెన్ని, గనిశెట్టి. షణ్ముఖేశ్వరరావు మహిళ నాయకురాలు తాళ్లూరి.లక్ష్మీబాయి తదితరులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## మంత్రి కొండ సురేఖను కలిసిన వాసరి లింగారావు



అక్షర విజేత కొండపాక
సిద్దిపేటలో పార్లమెంట్ ఎలక్షన్ కార్నర్ మీటింగ్ కు వెళ్తున్న సమయంలో కొడకాండ్ల వద్ద రిసార్ట్ లో టీ తాగే సమయంలో పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండసురేఖ గారు, పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారు, మైనాంపల్లి హన్మంతరావు గారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డి పాల్గొని గజ్వేల్ నియోజకవర్గం గురించి మరియు కొండపాక మండలం గురించి చర్చించడం జరిగింది.ఇందులో కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కొయ్యడ వెంకటేష్,దుద్దెడ గ్రామ అధ్యక్షుడు పంజా అఖిల్ అడ్వకేట్ శ్రీకాంత్ గౌడ్ కొండపాక మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు ప్రభాస్ పాల్గొనడం జరిగింది



# చిన్నంబావి మండలంలో పలు వివాహాలకు శుభకార్యాలకు హాజరైన:కొత్త కళ్యాణ్ రావు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన కురుమయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు భీముడు యాదవ్ పెళ్లికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చిన్నమారు గ్రామానికి చెందిన భీమపోగు సవరయ్య చిన్న మద్దమ్మ ఆహ్వానం మేరకు వారి కుమారుడు తిరుమలేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను దీవించారు. అనంతరం గూడెం గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జమ్మలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నదగడ ఎంపిటిసి మౌలాలి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తిర్థ ప్రసాదాలు స్వీకరించి ఎంపిటిసి మౌలాలి కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ యాదవ్,రాముడు,సుధాకర్ నాయుడు,బుచ్చన్న,వెంకటేశ్వరరావు,ప్రకాష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి తరుణి హాస్పిటల్ ప్రారంభం




అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నగరంలోని ఖాలీల్ వాడిలో శుక్రవారం సాయి తరుణి హాస్పిటల్ ను ఐఎంఎ అధ్యక్షులు దామోధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో అత్యధునిక పరికరాలతో శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా, అధ్యక్షులు శివ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ ఇందిరా, ప్రస్తుతి, స్త్రీ వైద్య నిపునలు డాక్టర్ రమ్య రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.
నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం
ు-చాయ్ పే చర్చలో ఎంపీ అరవింద్

# డీసీఎం బోల్తా ఘటనలో బాధితులను పరామర్శించడం మాజీమంత్రి



అక్షర విజేత, మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరమర్చించారు అర్ధరాత్రి బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలానికి చెందిన ఓ కుటుంబం 36 మందితో డీసీఎం వాహనంలో వర్ని మండలం బడాపాహాడ్ దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ రూరల్ మండలం కొత్త పెట్ క్రాస్ రోడ్డు వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, 15 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఏరియా హాస్పిటల్ తో పాటు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పరామర్శించి, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టు మార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ లో వివరాలు తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన వారికి ఆర్థిక సహాయం అందించా లని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల అన్నారు.

# యువత మేలుకోవాలి, నిరుద్యోగం పోవాలి

## -పల్లెటూర్లు ప్రగతి సోపానాలు
## -స్వతంత్ర అభ్యర్థి జకీరియా



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
ఒక పేద కుటుంబంలో నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో జన్మించి,ఇంజనీరింగ్ విద్యనభ్యసించి పేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాలలో అడుగు పెడుతూ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక మద్య తరగతి వ్యక్తి షేక్ జకీరియా. ఈ సందర్భంగా జకీరియా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలిచి, మే 13 న జరుగు పోలింగ్ రోజు అమూల్యమైన పవిత్రమైన ఓటు వేసి జకీరియాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గం మేనిఫెస్టోను విడుదల చేశారు. నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రతి ఏట 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందించుట,1000 పడకల ఆసుపత్రి ఏర్పాటు. ప్రతి ఆడ బిడ్డ పెళ్లికి చీర,సారె కింద బంగారపు ఉంగరం లేదా తాళిబొట్టు,డ్వాక్రా గ్రూపు మహిళలకు స్వయం ఉపాధి కోసం 5 నుండి 10 లక్షల రుణం,60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 1,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ, నియోజవర్గంలో గుంతలు లేని రహదారుల నిర్మాణం, సత్తనపల్లి పిడుగురాళ్ల హైవే పూర్తి చేయడం. నియోజవర్గంలో ప్రతి ఇంటికి నాణ్యమైన సోలార్ విద్యుత్ అందించుట. రైతులకు వ్యవసాయ బోర్లు ఉచితంగా వేయుట , నిరుద్యోగులకు ఉపాధి కల్పించుట, పరిశ్రమలకు 50 శాతం రాయితీ ఇచ్చుట. నిరుద్యోగులకు 5 వేల భృతి అందించుట,అనాథ పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించుట. ఒక్కో రైతుకు లక్ష రుణం అందించుట. ఆటోనగర్ ఏర్పాటు చేయుట. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టుట. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేయుట, ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయటం. దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించుట. పదో తరగతిలో 500 పైన మార్కులు వచ్చిన వారికి కాలేజీలో ఉచిత సీటు, డయాలసిస్ పేషెంట్లకు నెలకు పదివేలు. నియోజవర్గంలో ఇంటర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం. ముస్లిం మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల ఆర్థిక సహాయం. వికలాంగులకు కృత్రిమ కాళ్లు చేతులు అందించుట. ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన కొళాయి నీరు అందించుట. ప్రతి వ్యక్తికి 10 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించుట మేనిఫెస్టో లో హామీ ఇచ్చారు. ఏప్రిల్ 23 న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. యువత మేలుకోవాలని, యువత రాజకీయాల్లోకి రావాలని, మన పల్లె బ్రతుకులు మారాలని, నిరుద్యోగం పోయి పల్లెటూర్లు ప్రగతి ప్రధాన నడవాలని కోరుకొనుచున్నారు.

# నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

## చాయ్ పే చర్చలో ఎంపీ అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : ఇందూరు నగర ప్రజల చిరకాల వాంఛ అయిన నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దరమే తన లక్ష్యమని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో యువత తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దిన వారవుతారని అన్నారు. దేశంలో సమర్థమైంతమైన నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత కూడా యువత పైనే ఉందని అందుకే ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 100 కోట్ల నిధులతో అమృత్ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తే అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద మలుచుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లో ఆధునికరణ పనులు అదేవిధంగా రైల్వే బ్రిడ్జిల్లా నిర్మాణ పనులు వేగవంతంగా పనులు కొనసాగు తున్నాయన్నారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళ రెడ్డి చింతలపూడిలో ఎన్నికల ప్రచారం నిమిత్తం రోడ్ షో

అక్షర విజేత:చింతలపూడి
ఏలూరు జిల్లా చింతలపూడిలో ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తం రోడ్ షో నిర్వహించారు. ఈరోజు షోలో చింతలపూడి ఎత్తిపోతల పథకం, రోడ్ల నిర్మాణం, తాగునీరు సాగునీరు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటం తదితర అంశాలను ప్రస్తావించారు. జగన్మోహన్ రెడ్డి వీటన్నిటిని విస్మరించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా ఇవన్నీ పూర్తి చేస్తుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన ఉన్నమట్ల ఎలిజా చింతలపూడి సమస్యల మీద జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం ఎన్ని సార్లు తిరిగిన ఇవ్వలేదని ఎమ్మెల్యే కే అపాయింట్మెంట్ ఇవ్వనోడు ఇంకా ప్రజలకు ఏం చేస్తాడని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారును గద్దిదించాలని, అదేవిధంగా రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలంటే జగన్మోహన్ రెడ్డిని గద్దె దించాలని ప్రజలను కోరారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజల మధ్యనే ఉండి సమస్యలు పరిష్కరించారని, అదే ప్రజల మధ్యకు వెళుతూ హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని, ప్రస్తుత ముఖ్యమంత్రి దర్బారు దాటి ప్రజల మధ్య రారని, ఇంకా ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ఆమె ప్రశ్నించారు. సొంత బాబాయిని చంపిన వారికి శిక్ష పడకుండా కాపాడుతూ వారికే టికెట్లు ఇస్తున్నారని హత్యా రాజకీయాలు లేనిదే వీరికి గడవదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పది సంవత్సరాల ప్రత్యేక హోదా ఇస్తుందని, నాలుగు లక్షల వరకు రైతు రుణమాఫీ ఇస్తుందని అన్నారు. రాష్ట్రం బాగుపడాలన్న మీ జీవితాలు మెరుగుపడాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇండియా కూటమిని గెలిపించి దేశం, మరియు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవటానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలు విరివిగా పాల్గొన్నారు.





## ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారితో గెలిపించాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 37వ డివిజన్ మైసమ్మ మందిరం కెనాల్ కట్ట వద్ద నుంచి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు బిగాల గణేష్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాముడు కోసం లక్ష్మణుడిలా బిగాల గణేష్ నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో ప్రశ్నించే గొంతును గెలిపించుకోవడమే లక్ష్యమని భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అభివృద్ధి అంటే కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో 50 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించిన ఘనత మాదే అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు, రైతులకు నీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని పది రోజులు కాకముందే కరెంటు కట్, పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీలను అట్టకెక్కిచ్చిందని అన్నారు. ఏం చేయాలన్నా టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ని చూడాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, డివిజన్ అధ్యక్షులు ప్యాట సంతోష్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, నరేష్ యాదవ్, డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పిట్లం అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



అక్షర విజేత పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కేంద్రానికి వారి పని నిమిత్తం నిత్యం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఎండవేడికి దప్పికను తీర్చడానికి ఆలోచన చేసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ ప్రధాన కార్యదర్శి రమేష్ కోశాధికారి రామకృష్ణ ఉపాధ్యక్షులు నారాయణ సంగమేశ్వర్ మల్లికార్జున్ పీఆర్టియు మండల అధ్యక్షులు నారాయణ టిపిటిఎఫ్ ప్రధానకార్యదర్శి గణపతి , శ్రీనివాస్ రవికుమార్ గారితో కలిసి ప్రారంభించారు తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి అనే ఉద్దేశం తో చలివేంద్రం ప్రారంభించాము అని పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ తెలిపారు. సామాజిక భద్రత కోరుకునే ప్రభుత్వ ఉద్యోగం సామాజిక బాధ్యత నెరవేరుస్తారు అనే లక్ష్యంతో పనిచేస్తారు అని అన్నారు. పేద ప్రజల కోసం తన శ్రయ శక్తుల పని చేస్తామని వారు అన్నారు. ప్రభుత్వ టీచర్ ఉద్యోగస్తుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



అక్షర విజేత దేవరకద్ర
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్వహించిన బస్సు యాత్రకు దేవరకద్ర మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్ దొబ్బలి ఆంజనేయులు కర్ణం రాజు వెంకటేష్ బాలరాజు గౌస్ పాల్గొన్నారు.అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్ దొబ్బలి ఆంజనేయులు కర్ణం రాజు వెంకటేష్ బాలరాజు గౌస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటేస్తే దేశంలోని ప్రతి హిందూ మహిళలకు ప్రమాదమే

### -ఎంపీ అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ కి మహిళలు ఓట్లు వేస్తే, హిందూ మహిళలు ప్రమాదంలో పడడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ తలాక్ బిల్లును తమ బిజెపి ప్రభుత్వం తెస్తే దాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుందని విమర్శించారు. తాము త్రిబుల్ తలాక్ ప్రస్తావనచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూనే వస్తుందని ఆయన అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి మహిళలు ఓటు వేస్తే హిందువు మహిళలు తమ ఆత్మ గౌరవాన్ని భద్రతను కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశంలో జరిగే ఏ ఎన్నికలైన మహిళ ఓటు బ్యాంకు కీలకమని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేది కేవలం మహిళా ఓటర్లేనని ఆయన స్పష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గంలో బిజెపికి మహిళా మోర్చా తరపున పెద్ద ఎత్తున మహిళలు మద్దతు తెలుపుతున్నారని దీన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేని ఆయన అన్నారు. అదేవిధంగా అర్బన్ నియోజకవర్గం నుంచి అరవింద్ సమక్షంలో మహిళలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచ రెడ్డి ప్రవళిక, బిజెపి జగిత్యాల ఇన్చార్జి భోగ శ్రావణి, మహిళా కార్పొరేటర్లు నిచేంగ్ లతా కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## హెూమియోపతి వైద్యం పట్ల ఉన్న అపోహలను మానుకోవాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : హెూమియోకేర్ వైద్యం పట్ల పరిజ్ఞానం లేకపోవడం వల్లే ప్రజలలో అపోహలు నెలకొంటున్నాయని హెూమియోకేర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగస్థాన్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య హెూమియోకేర్ ఆసుపత్రి ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం కలకత్తాలో మినిస్టర్ ఆఫ్ ఆయుష్ లో ఎండిగా పూర్తి చేసుకున్న డాక్టర్ పవన్ కుమార్ నిజామాబాద్ జిల్లా వాస్తుల కోసం జిల్లా కేంద్రంలో హెూమియోకేర్ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధుల చికిత్సకు హెూమియో వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఫిట్స్, స్థూల కాయం, మలబద్ధకం లాంటి రోగాలను హెూమియోపతి వైద్యం ద్వారా నయం చేయగలుగుతానని ఆయన అన్నారు. హెూమియోపతి వైద్యం తీసుకున్న వారికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆయన స్పష్టం చేశారు తాను ఆల్ ఇండియాలో 34 ర్యాంక్ సాధించానని, తెలంగాణలో పీజీ ఎంట్రన్ పరీక్ష లో మొదటి స్థానంలో నిలిచాను అన్నారు. అలాగే తమ ఆరోగ్య హెూమియోకేర్ ఆస్పత్రి ద్వారా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రతినెల ఒకసారి గ్రామాలలో హెూమియోకేర్ వైద్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెల్త్ క్యాంప్లను కూడా త్వరలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## నసురుల్లాబాద్ చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



అక్షరవిజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ నస్రుల్లాబాద్ మండలం గ్రామ శివారులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో గురువారం ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా మహారాష్ట్రలోని బోకర్ గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ వద్ద రెండు లక్షల 88వేల 500 రూపాయలను పట్టుకున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది గోపీనాథ్, సుభాష్, పోలీసులు తదితరులు ఉన్నారు

## పేదింటి కుటుంబాలకు అండగా నిలుస్తున్న జీకేఆర్ ఫౌండేషన్



అక్షర విజేత దేవరకద్ర
దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన హరిజన్ రాములు, హరిజన్ లక్ష్మమ్మ దంపతుల కూతురు నిత్య,అర్జున్ ల వివాహానికి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ పుస్తె మెట్టెలు అందించి అండగా నిలిచారు. వివాహానికి పుస్తె మెట్టలను అందజేయడంతో కుటుంబ సభ్యులు జికేఆర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఓబీసీ అధ్యక్షులు గోపాల్. కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, అజిలాపూర్ మాజీ సర్పంచ్ చిన్నయ్య, శ్రీనివాస్ రాజు. కావాలి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో కుంకుమార్చన, పల్లకి సేవ



అక్షర విజేత దేవరకద్ర
దేవరకద్ర పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ వాసవి మాత ఆలయంలో శుక్రవారం భక్తులు అమ్మవారికి అభిషేకాలు అలంకరణ వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి నామాన్ని స్మరిస్తూ భజనలు చేస్తూ పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

